
ఆంధ్రజ్యోతి

****

ANDHRAJYOTHY



నల్లగొండ

5

మంగళవారం 10 డిసెంబరు 2024

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ : 18004251442

యాదాద్రి : 1800 425 7106

సూర్యాపేట : 1800 425 1972

చికెన్ ధరలు



గుడ్డు డజన్ ధర : 78

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.122	198	220
సూర్యాపేట	రూ.125	180	210
నల్లగొండ	రూ.122	180	200

ఉష్ణోగ్రత గరిష్ఠం 29.5 । కనిష్ఠం 21.4

● బిల్లులు చెల్లించాలి



8

పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బీఆర్ఎస్‌కు చెందిన మాజీ సర్పంచ్‌లను పోలీసులు జిల్లా వ్యాప్తంగా అరెస్ట్ చేశారు. ఉదయం నుంచి వారిని పోలీస్‌స్టేషన్‌లోనే ఉంచి సొంతపూచీకత్తుపై సాయంత్రం విడుదలచేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ సర్పంచ్‌లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

● మాట నిలబెట్టుకోవాలి



సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారానికి మూడో రోజుకు చేరుకున్నాయి. ఎన్నికల సమయంలో తమను రెగ్యులర్ చేస్తామని కాంగ్రెస్ మాట ఇచ్చిందని, దీన్ని సీఎం రేవంత్‌రెడ్డి నిలబెట్టుకోవాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. వీరి నిరసనకు పలు ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలిపాయి.

8

అమెరికా

అగ్రదేశంలో అగ్రస్థానంలో ఉన్నది భారతీయులే. తాజాగా అక్కడ జరిగిన ఎన్నికల్లోనూ భారతీయులు గెలిచిన స్థానాలున్నాయి. అయితే అక్కడ అధికారం మారితే ఇక్కడ అలజడులు మొదలవుతాయి. పెరుగుతున్న వలసలు అమెరికన్లను కలవరపెడుతుండగా, అధ్యక్ష పీఠం కోసం ఆ దేశంలో జరిగిన ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు, రూపొందించిన మ్యానిఫెస్టో యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేసింది. వచ్చిన ఓట్ల సంగతి పక్కన పెడితే ఇచ్చిన హామీలన్నీ అమలయ్యేనా? అమల్లోకి వస్తే జరిగేదేమిటి? ఒరిగేదెంత అనే సందేహాలను ప్రవాసాంధ్రులు వెలిబుచ్చుతున్నారు.

- (ఆంధ్రజ్యోతి, మిర్యాలగూడ టౌన్)



అగ్ర దేశంలో అయోమయం

ఆందోళనలో తల్లిదండ్రులు

అక్రమ వలసదారులను బహిష్కరిస్తే అమెరికాలో వ్యవసాయంతో పాటు మరికొన్ని రంగాలు కుదేలవుతాయన్న సందేహాలను ఎన్నారైలు వెలిబుచ్చుతున్నారు. ఇదే జరిగితే ధరలు పెరిగి సామాన్య ప్రజలు ఇబ్బంది పడుతారంటున్నారు. ఇదిలా ఉండగా, ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన డోనాల్డ్ ట్రంప్ 2025 జనవరి 20న అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. అయితే ట్రంప్ అధికారం చెపట్టిన వెంటనే ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో? ఏఫైల్‌పై సంతకం పెడతారో తెలియని పరిస్థితి ఉందని ఎన్నారైలు చెబుతున్నారు.

బ్యాక్ టు అమెరికా?

అంతర్జాతీయ విద్యార్థులకు అమెరికా విశ్వవిద్యాలయాలు, కళాశాలలు ప్రయాణ సలహాలిస్తున్నాయా అంటే ఔననే సమాధానమిస్తున్నారు అక్కడి విద్యార్థులు. రీఎంట్రీ వీసా ఉండి అమెరికా వెలుపల ఉన్న విద్యార్థులందరూ 2025 జనవరి 20వ తేదీలోగా తిరిగి రావాలని కోరుతున్నట్టు చెబుతున్నారు. డోనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేయనున్న సమయానికి ఇక్కడే ఉంటే బెటరంటున్నారు. ఉన్నత చదువు కోసం అగ్రదేశానికి వెళ్లిన విద్యార్థులకు ఆయా కళాశాలల యాజమాన్యాలు జాగ్రత్తలు చెబుతుండగా, ఉద్యోగ, వ్యాపార వీసాలున్న ఇతర దేశస్థులను ఆయా సంస్థల ప్రతినిధులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నట్టు సమాచారం. విశ్వవిద్యాలయాలతో పాటు బహుళజాతి కంపెనీలు వారి ఉద్యోగులకు 'బ్యాక్ టు అమెరికా' అంటూ మెయిల్స్ పంపుతున్నట్టు తెలిసింది.

జిల్లా కేంద్రానికి చెందిన పావని ఎంఎస్ విద్య కోసం అమెరికాకు వెళ్లింది. రెండేళ్ల కోర్సులో తొలి ఏడాది చదువు పూర్తి (డిసెంబరు 15 నాటికి) చేసుకున్న పావని ఈ నెల 18న ఇండియాకు వచ్చింది. ఈ ఏడాది జనవరి 30న తిరిగి వెళ్లేందుకు మూడు నెలల క్రితమే విమాన టికెట్ బుక్ చేసుకుంది. అయితే జనవరి 10లోగా తిరిగి వచ్చేయాలని ఆమెకు కళాశాల నుంచి మెసేజ్ వచ్చింది. మిర్యాలగూడ పట్టణానికి చెందిన కిరణ్‌కు అమెరికాలో విద్యనభ్యసిస్తుండగా, శీతాకాల సీజన్‌లో ఇక్కడే ఉండాలంటూ అక్కడి కళాశాల ముందస్తు సూచన చేసింది. ఎంఎస్ చివరి సెమిస్టర్‌కు ప్రిపేరవుతున్న కిరణ్ ఇపుడు తప్ప ఇండియా రావడానికి కుదరదు. ఎందుకంటే ఎంఎస్ పూర్తయి జాబ్ రాకముందే ఇండియా వస్తే తిరిగి వెళ్లడానికి కుదరదు. జాబ్ వచ్చాక వెళ్దామనుకుంటే అంత ఈజీగా ఉద్యోగం వచ్చే పరిస్థితి అక్కడ లేదు. ఇలా మన దేశ విద్యార్థులతో పాటు అంతర్జాతీయ విద్యార్థులందరి గుండెల్లో జనవరి మాసం గుబులు పుట్టిస్తోంది. ఎందుకంటే 2025 జనవరి 20న శ్వేతసౌధంలో అమెరికా నూతన ప్రభుత్వం కొలువుదీరనుంది. ఇన్‌స్టా, ఫేస్‌బుక్, ట్విట్టర్ ఇలా అన్ని మాధ్యమాల్లో హాట్ టాపిక్‌గా మారిన అమెరికా నూతన అధ్యక్షుడు ట్రంప్, అధికార పగ్గాలు తీసుకున్నాక ఏం జరుగుతుందో? ఆయన పెట్టే నిబంధనలేంటో? అనే చర్చ విశ్వవ్యాప్తంగా నడుస్తోంది.

ఆందోళనకు గురవుతున్న విద్యార్థులు

విదేశీ విద్యార్థుల ద్వారా అగ్రదేశానికి గణనీయమైన ఆదాయం సమకూరుతున్నా అక్రమ వలసలను అరికట్టలేని అక్కడి ప్రభుత్వం విద్యార్థులపై దృష్టి సారించింది. నూతన విధానాలేవీ అమలు కాకపోయినా ప్రస్తుత పరిస్థితులతో అక్కడ అభ్యసిస్తున్న విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. సెమిస్టర్ చదువు ముగించుకుని శీతాకాల విరామ సమయంలో స్వదేశాలకు వచ్చిన విద్యార్థులు వెనువెంటనే అమెరికాకు వెళ్లాలంటే వ్యయప్రయాసలకు గురికావాల్సి ఉంటుంది. స్ప్రింగ్ అకాడమిక్ సీజన్‌ను అనుసరించి ఇప్పటికే వందలాది మంది విద్యార్థులు ఇండియా సహా స్వదేశాలకు వచ్చేందుకు విమాన టికెట్లను బుక్ చేసుకున్నారు. రాను పోను టికెట్లు కొనుగోలు చేసుకున్న విద్యార్థులు కళాశాలల ప్రయాణ సలహాలతో రీషెడ్యూల్ చేసుకోవాలంటే ఖర్చు భారం అవుతోందని వాపోతున్నారు.

ఇమిగ్రేషన్ పాలసీ కఠినతరం కానుందా?

ట్రంప్ బాధ్యతలు చేపట్టాక ఇమిగ్రేషన్ పాలసీ, ప్రాసెస్ విధానం కచ్చితంగా కఠినతరమవుతుందనే వార్తలు ప్రపంచమంతా చక్కర్లు కొడుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచిన అంశాలు ఆశ్చర్యపరిచేలా ఉన్నాయంటున్నారు. ఇక గతంలో ట్రంప్ పాలనలో ఇమిగ్రేషన్ చీఫ్‌గా (డిప్యూటీ చీఫ్ ఆఫ్ పాలసీ) బాధ్యతలు నిర్వర్తించిన ఉన్నతాధికారి స్టిఫెన్ మిల్లర్‌ను తిరిగి నియమించినట్టు ఎస్‌పి అప్‌డేట్స్ పేజీ పేర్కొంది. అమెరికా

- మిగతా 7వ పేజీలో

మూడు నెలల కిందటే టికెట్ బుక్ చేసుకున్నా

శీతాకాల సెలవుల్లో ఇండియా వద్దామని మూడు నెలల కిందటే టికెట్ బుక్ చేసుకున్నా. డిసెంబరు మూడో వారంలో ఇండియాకొచ్చి జనవరి నెలాఖరులో రిటర్న్ అవ్వాలనుకున్నా. ప్రస్తుతానికి మా యూనివర్సిటీ నుంచి ఎలాంటి సూచన అందలేదు కానీ, అక్కడ చదివే నా మిత్రులు వారి కళాశాలల నుంచి ప్రయాణ సూచనలు అందుకున్నారు. ఇండియా రావాలా? వద్దా అనే అయోమయంలో ఉన్నా. ఈ విషయంలో ఎవరూ స్పష్టత ఇవ్వడం లేదు.

- గాయత్రీ సృజన, ఎంఎస్ విద్యార్థిని, అల్బనీ యూనివర్సిటీ



ప్రాణాలు తీస్తున్న నిర్లక్ష్యం



బస్సు ప్రమాదంతో జాతీయ రహదారిపై నిలిచిన ట్రాఫిక్

జాతీయ రహదారిపై విచ్చలవిడిగా వాహనాల నిలిపివేత

నిత్యం రద్దీగా ఉండే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై విచ్చలవిడిగా వాహనాలు నిలిపివేస్తుండటంతో పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాల్లో విలువైన ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. తాజాగా, చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం వద్ద సోమవారం ఆగి ఉన్న లారీని ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ మృతి చెందడంతో పాటు ఐదుగురు ప్రయాణికులు తీవ్రంగా, మరో ఐదుగురు స్వల్పంగా గాయపడ్డారు.

- (ఆంధ్రజ్యోతి, చౌటుప్పల్)

6




ఆర్టీసీ ఉత్తమ డ్రైవర్ సలీం (ఫైల్)

డ్రైవర్ సలీం.. సమయపాలనకు పేరు

● డ్యూటీ అంటే ప్రాణం

● స్టీరింగ్‌పైనే ప్రాణాలు వదిలిన ఆర్టీసీ డ్రైవర్ సలీం పాషా



ఆధునిక దేవాలయానికి 69 వసంతాలు

స్వదేశీ పరిజ్ఞానానికి నిదర్శనం నాగార్జునసాగరం

7

● ఏడాది పాలన ఇలా..



స్వరాష్ట్రంలో తొలిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తయింది. ప్రజాపాలన పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి తొలి ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విజయోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏడాది పాలనపై అధికార, ప్రతిపక్షాలు ఏమంటున్నాయంటే...

పూర్తి వివరాలు 6, 7లో..

ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలి

కలెక్టర్ ఇలాత్రిపాఠి

నల్లగొండ టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఇలాత్రిపాఠి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. ప్రజాపాలన సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లకోసం ప్రజలు దరఖాస్తు చేసుకున్నారన్నారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో 3,60,205 దరఖాస్తులు, పట్టణ ప్రాంతంలో 71,626, మొత్తం 4,31,831 దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి, వార్డు అధికారులు లేనిచోట నియమించిన అధికారులు దరఖాస్తులను పరిశీలించాలన్నారు. జిల్లాలోని 844 గ్రామపంచాయతీల పరిధిలో పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్లు ఈ కార్యక్రమాన్ని నెలాఖరులోగా పూర్తిచేయాలన్నారు. ఇందిరమ్మ కమిటీలు సైతం పంచాయతీ కార్యదర్శులతో కలిసి సర్వేను పరిశీలించవచ్చన్నారు. దరఖాస్తుదారుల ప్రస్తుత నివాస గృహం, ఇతర వివరాలు, కొత్తగా ఇంటిని నిర్మించతలపెట్టిన స్థలానికి సంబంధించిన వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, గృహనిర్మాణశాఖ పీడీ రాజకుమార్, జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఏడీఎం పాల్గొన్నారు.



వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

నాణ్యమైన భోజనం అందించాలి

(ఆంధ్రజ్యోతి, కనగల్): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అధికారులను కలెక్టర్ ఇలాత్రిపాఠి ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. వంటగదిని పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పాఠశాల ఆవరణ అపరిశుభ్రంగా ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో అశోక్‌రెడ్డి, తహసీల్దార్ పద్మ, ఎంపీడీవో జయరాం, జడ్పీ మాజీ సభ్యుడు నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, తదితరులు ఉన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి కలెక్టర్ స్థల పరిశీలన చేశారు. కనగల్ ఎస్ఎల్‌బీసీ క్వాటర్స్‌తో పాటు, సర్వే నెం 591లో (కేజీబీవీ పక్కన), సర్వేనెం 339లో (పల్లెప్రకృతి వనం వద్ద), కనగల్ గుట్ట వద్ద ప్రభుత్వ స్థలాలను స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. సుమారు 10 ఎకరాల స్థలంలో కళాశాల, అతిథి గృహం, ఆడిటోరియం, గ్రంథాలయ నిర్మాణానికి ప్రభుత్వం ఇటీవల ఆమోదం తెలిపింది. అందుకు అనువైన స్థలాన్ని గుర్తించి నివేదికను అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరిస్తా

టీఎస్‌సీపీఎస్ ఈయూ ఎమ్మెల్సీ అభ్యర్థి వెంకటస్వామి

నల్లగొండటౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సీపీఎస్ రద్దుతో పాటు ఉపాధ్యాయుల, లెక్చరర్ల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా పెద్దల సభలో తన వాణిని వినిపిస్తానని టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఎమ్మెల్సీ అభ్యర్థి విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ కొలిపాక వెంకటస్వామి తెలిపారు. ఎన్నికల సన్నాహాల్లో భాగంగా సోమవారం ఆయన సీపీఎస్ జిల్లా నేతలతో సమావేశమై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు ఏకుల యాకోబు, సీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందుగుల విజయ్, జిల్లా కోశాధికారి కానుగుల నందకుమార్, అధికారులు సురేందర్‌సింగ్ ఠాగూర్, కొండకింది శ్రీనివాస్‌రెడ్డి, పంకజ్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు జీవన్‌కుమార్‌తో పాటు ఉపాధ్యాయులు, లెక్చరర్లు పాల్గొన్నారు.

కొత్త పోలీసులొచ్చారు

» నూతన కానిస్టేబుళ్లకు పోలీస్‌స్టేషన్ల కేటాయింపు

» నియామక పత్రాలు అందజేసిన ఎస్పీ శరత్‌చంద్రపవార్





మాట్లాడుతున్న ఎస్పీ, నూతనంగా నియామకాలు పొందిన కానిస్టేబుళ్లు

నల్లగొండ క్రైం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఇటీవల పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగాలుపొంది శిక్షణ పూర్తి చేసుకున్న నూతన కానిస్టేబుళ్లకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్‌స్టేషన్ల వారీగా విధులను కేటాయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ జిల్లాకు వచ్చిన 290 మంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పోలీస్ విధులు చాలా ప్రత్యేకమైనవని, విధులు నిర్వర్తించే సమయంలో సమాజం దృష్టి పోలీసులపై ఉంటుందని అన్నారు. యూనిఫాంలో క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన బాధితులకు సత్వర న్యాయం అందించాలని సూచించారు. పోలీస్‌శాఖ ప్రతిష్ఠను పెంచుతూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములునాయక్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఆర్ఐలు సంతోష్, శ్రీను, సిబ్బంది ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గ్రీవెన్స్ డే

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వివిధ సమస్యలతో వచ్చే బాధితుల సమస్యలను పరిష్కరించేందుకే గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 35మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి ఫిర్యాదులను స్వీకరించి కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతీ ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేసి పర్యవేక్షణ చేస్తున్నామన్నారు.

'రాష్ట్రంలో సాంస్కృతిక విధ్వంసం'



తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నేతలు

నల్లగొండ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో సాంస్కృతిక విధ్వంసం జరుగుతుందని, తెలంగాణ తల్లి స్వరూపాన్ని ఎందుకు మార్చుతున్నారో ప్రభుత్వానికి స్పష్టత లేదని మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య విమర్శించారు. తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్పు, ప్రతిష్ఠాపనకు నిరసనగా సోమవారం జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల ఎదుట తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్పు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించడం లేదన్నారు. ఆ విగ్రహం తెలంగాణ తల్లిగా కాకుండా కాంగ్రెస్ పార్టీ తల్లిగా రూపుదిద్దుకుందన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విగ్రహాల రూపులు మార్చి కేసీఆర్ నుంచి తెలంగాణ వేరు చేయలేరన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో నాయకులు నిరంజన్‌వలీ, కటికం సత్తయ్యగౌడ్, రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మాలే శరణ్యరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, మారగోని గణేష్, కొండూరి సత్యనారాయణ, జమాల్ ఖాద్రీ, బోనగిరి దేవేందర్, దేప వెంకట్‌రెడ్డి, అయితగోని యాదయ్య, రావుల శ్రీనివాస్‌రెడ్డి, మెరుగు గోపి, లక్ష్మి, పద్మ, జయప్రదరెడ్డి, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

కళ్లుండీ అభివృద్ధి చూడలేని ప్రతిపక్షాలు



సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న నాయకులు

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండటౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ పట్టణంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా ప్రతిపక్ష నేతలు కళ్లుండీ చూడలేకపోతున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏఐసీసీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మునిసిపల్ మాజీ చైర్మన్ బొడ్డుపల్లి లక్ష్మీశ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్లగొండ మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో జనరంజక పాలన



నల్లగొండ, (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో జనరంజక పాలన సాగుతోంది. ఏడాదిలోనే ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిన ఘనత ప్రభుత్వానికి దక్కింది. ఇటీవలే జిల్లాలో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, మెడికల్ కళాశాల, బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టును సీఎం ప్రారంభించారు. త్వరలోనే ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు జాతీయ, అంతర్జాతీయ పరిజ్ఞానంతో సొరంగం పనులను పూర్తి చేయనున్నారు. మరో నాలుగేళ్లలో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్‌గా నిలవనుంది. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను చేపట్టడం హర్షణీయం.

శంకర్‌నాయక్, డీసీసీ అధ్యక్షుడు నల్లగొండ.

మాయమాటలు చెప్పి మోసం చేసిన కాంగ్రెస్



దేవరకొండ, (ఆంధ్రజ్యోతి): ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ మాయమాటలు చెప్పి మోసం చేసి అధికారంలోకి వచ్చింది. ఎన్నికలకు ముందు సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు విస్మరించారు. ప్రభుత్వం రైతులు, మహిళలు, నిరుద్యోగులు, విద్యార్థులను మోసం చేసింది.మరో నాలుగేళ్లలో కూడా మాయమాటలు, అబద్ధాలు చెబుతూ కాలయాపన చేస్తారే తప్ప ఎలాంటి అభివృద్ధిని చేయరు. కాంగ్రెస్ చెప్పిన మాటలు, చేసే పనులను ప్రజలు గుర్తిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనే కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి.

● రవీంద్రకుమార్, బీఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ బొమ్మా బొరుసు



నల్లగొండ, (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్, బీఆర్ఎస్ బొమ్మా బొరుసు లాంటివి. మోసాలు, అబద్ధాలు, అలివికాని హామీలు ఇవ్వడంలో ఈ రెండు పార్టీల మధ్య ఒకే పోలిక ఉంది. జిల్లాలో 50శాతం మంది రైతులకు రుణమాఫీ చేయలేదు. రైతుభరోసా ఇప్పటివరకు అమలు చేయలేదు. విద్యార్థులకు ఉన్నత విద్య కోసం రూ.5లక్షల వరకు ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదు. విద్యా, ఆరోగ్యం పట్ల అలసత్వం ప్రదర్శిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లపై ఇప్పటికీ స్పష్టత లేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తోంది. ప్రధానమంత్రి ఆవాసయోజన కింద కేంద్ర ప్రభుత్వం జిల్లాలో 2లక్షల50వేల మందికి ఇళ్లు కట్టించింది.

● నాగం వర్షిత్‌రెడ్డి, బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు.

ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలి



నల్లగొండ, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి. రైతులకు 70శాతం మేరకే రుణమాఫీ చేశారు. పూర్తిస్థాయి రుణమాఫీ చేయాలి. రైతు భరోసాను అమలు చేయడంలో జాప్యం చేస్తున్నారు. ఆరు గ్యారంటీలలో ఒకటి రెండు మాత్రమే హామీలు అమలు చేసి మిగతా వాటిపై స్పష్టత ఇవ్వడం లేదు. అదేవిధంగా గత ప్రభుత్వం మాదిరిగానే ప్రశ్నించిన వారిని పోలీసులు అరెస్టు చేయడం విచారకరం. ప్రధానంగా నీటిపారుదల ప్రాజెక్టులన్నింటినీ సకాలంలో పూర్తిచేయాలి. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం రేషన్ కార్డులను ప్రామాణికంగా తీసుకోవడం వలనే రుణమాఫీ పూర్తి కాలేదు.

● నెల్లికంటి సత్యం, సీపీఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి.

ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా ముందుకు పోవడం లేదు



నల్లగొండ, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా ముందుకు పోవడంలేదు. దీనివల్ల ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదు. ఏడాదిలోనే ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబించే విధంగా పాలన సాగించింది. ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రెండు తప్ప మిగతావి అమలు చేయలేదు. రుణమాఫీ రాష్ట్రంలో 22లక్షల మందికే చేశారు. రైతు భరోసాపై ప్రభుత్వానిది దాటవేత ధోరణిగా ఉంది. ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చి అమలు చేయకుండా తప్పించుకుంటున్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య వాతావరణం, స్వేచ్ఛా వాతావరణం కనిపించడం లేదు. హామీలు అమలు చేయాలి.

● తుమ్మల వీరారెడ్డి, సీపీఎం నల్లగొండ జిల్లా కార్యదర్శి.

ప్రాజెక్టులను పూర్తి చేయాలి



నల్లగొండ, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం జిల్లాకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలి. గతంలో అప్పటి ప్రభుత్వానికి సంబంధించి ముఖ్యమంత్రి, మంత్రులను కలిసే అవకాశాలు ఉండకపోయేవి. ప్రస్తుతం మాత్రం అందుకు భిన్నంగా సీఎం పాటు మంత్రులను ప్రజలను కలుసుకునేందుకు అవకాశం కలిగింది. ఆర్థిక లోటుపాట్ల కారణంగా ఉద్యోగులకు డీఏ, పీఆర్సీ ఇవ్వలేదు. బదిలీలు, పదోన్నతులు కల్పించడం కొంత ఊరట. 2022 సంవత్సరంలో తెలంగాణ జనసమితి ఆధ్వర్యంలో ఉదయ స ముద్రం నుంచి శ్రీశైలం సొరంగ మార్గం కోసం 8రోజుల పాటు పాదయాత్ర చేశాం.

● పన్నాల గోపాల్‌రెడ్డి, టీజేఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు.

జిల్లాలో హార్డ్‌వేర్ పార్కు ఏర్పాటు చేయాలి



నల్లగొండ, (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నల్లగొండ జిల్లాకు హార్డ్‌వేర్ పార్కును ప్రకటించి వెంటనే ఏర్పాటు చేయాలి. హార్డ్‌వేర్ పార్కు ద్వారా ఎలక్ట్రానిక్ ఉత్పత్తులను తయారు చేసేందుకు అవ కాశం ఉంటుంది. ఈ పార్కు ఏర్పాటు వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందుతాయి. గత ప్రభుత్వ హయాంలో జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి కాలేదు. కాంగ్రెస్ పాలనలో పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తిచేయాలి. ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేసి ప్రజలకు మేలు చేకూర్చాలి. మరో నాలుగేళ్లలో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాల్సి ఉంది.

● కసిరెడ్డి శేఖర్‌రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ టీడీపీ అడ్‌హాక్ కమిటీ కన్వీనర్

రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి భిన్నంగా వాగ్దానాలు



మోత్కూరు, (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అవగాహన చేసుకోకుండా, గెలుపు కోసం ఎన్నికల్లో కాంగ్రెస్ అలవికాని వాగ్దానాలు గుమ్మరించింది. అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయలేక ప్రభుత్వం నానా తంటాలు పడుతోంది. ఏడాది పాలనలో విజయాల కంటే వైఫల్యాలే ఎక్కువగా ఉన్నాయి. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం ఒక్కటే పూర్తిస్థాయిలో అమలవుతోంది. 200యూనిట్ల వరకు ఉచిత కరెంటు, రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలు 70శాతమే అమలవుతున్నాయి. రుణమాఫీ అరకొరగానే జరిగింది.

● ఎండీ. జహంగీర్, సీపీఎం యాదాద్రిభువనగిరి జిల్లా కార్యదర్శి

కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి



మోత్కూరు, (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదికే ఆ పార్టీ ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. మూసీ ప్రక్షాళన అని హడావుడి చేశారు. ప్రక్షాళనపై స్పష్టత లేదు. నిధులు కేటాయించలేదు. గత ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు చిన్న, సన్నకారు రైతుల భూములు, సీలింగ్ భూములు తక్కువ ధరలకుకొని వాణిజ్య భూములుగా మార్చుకుని ప్లాట్లు చేసి పెట్టుకున్నారు. భువనగిరి, యాదగిరిగుట్ట, తుర్కపల్లి, బొమ్మలరామారం, ఆలేరు, మండలాల్లో వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చారు.

● గోద శ్రీరాములు, సీపీఐ యాదాద్రిభువనగిరి జిల్లా కార్యదర్శి

ప్రాణాలు తీస్తున్న నిర్లక్ష్యం

● జాతీయ రహదారిపై విచ్చలవిడిగా వాహనాల నిలిపివేత

చౌటుప్పల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి):వాహనదారుల నిర్లక్ష్యం కారణంగా రహదారులపై ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయి.నిత్యం రద్దీగా ఉండే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం వద్ద సోమవారం జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదం తాజా ఉదాహరణ. ఆగి ఉన్న లారీని బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ మృతి చెందడంతో పాటు ఐదుగురు ప్రయాణికులు తీవ్రంగా, మరో ఐదుగురు స్వల్పంగా గాయపడ్డారు. క్షతగాత్రులు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.



ప్రమాదానికి కారణమైన లారీ

జాగ్రత్తలు తీసుకోకపోవడంతో..

లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. దండుమల్కాపురం గ్రామంలోని ఆందోల్ మైసమ్మ దేవాలయం సమీపంలో డీజిల్ ఖాళీ కావడంతో రోడ్డుపైనే లారీ నిలిచిపోయింది. వెనక వచ్చే వాహన డ్రైవర్లు తడబడకుండా అక్కడే ఉండి ఏమైనా వాహనాలు దగ్గరకు రాకుండా చూడాల్సిన లారీ డ్రైవర్ డీజిల్ తెచ్చుకునే పనుల్లో నిమగ్నమయ్యాడు. అదే సమయంలో నల్లగొండ డిపోకు చెందిన ఆర్టీసీ డీలక్స్ బస్సు(టీఎస్07జడ్ 4025) 46 మంది ప్రయాణికులతో హైదరాబాదుకు వెళ్తూ లారీని ఢీకొట్టింది.

10 నిమిషాలు శ్రమించి...

ఒక్కసారిగా బస్సు లారీని ఢీకొట్టడంతో ప్రయాణికులంతా ఉలిక్కిపడ్డారు. బస్సు ముందు భాగం నుజ్జునుజ్జయింది. బస్సు డ్రైవర్ ఎండీ సలీం పాషా(50) బస్సులో చిక్కుకుని తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అదేవిధంగా బస్సు ముందు భాగంలో కూర్చున్న ఐదుగురికి తీవ్రగాయాలకు కాగా, మరో ఐదుగురికి స్వల్పగాయాలయ్యాయి. క్రేన్ సహాయంతో బస్సును పక్కకు క్యాబిన్‌లో చిక్కుకున్న సలీంపాషా మృతదేహాన్ని తీసేందుకు ప్రయాణికులు, పోలీసులు 10 నిమిషాలు శ్రమించాల్సి వచ్చింది. ప్రయాణికుల్లో వాసిరెడ్డి శ్రీకాంత్‌కు కాలు విరగ్గా మాకేం లక్ష్మీ, మధు, గిరి, సాయి తీవ్రంగా గాయపడ్డారు. మరో ఐదుగురు స్వల్పంగా గాయపడ్డారు. వారిని 108, 1033 అంబులెన్స్‌లలో హైదరాబాద్‌లోని వివిధ ఆసుపత్రులకు తరలించారు. ఈ ప్రమాదంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది. దాదాపు అరగంట పాటు ట్రాఫిక్ నిలిచింది. సంఘటనా స్థలాన్ని ఏసీపీ మధుసూదన్‌రెడ్డి, పీఐ మన్మథకుమార్, ట్రాఫిక్ సీఐ మోహన్ పరిశీలించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. సహాయచర్యలకు ప్రజలు, వాహనదారులు పోలీసులకు సహకరించారు. బస్సు డ్రైవర్ స్వస్థలం చౌటుప్పల్ మండలం పంతంగి కాగా, కుటుంబంతో కలిసి చాలా ఏళ్లుగా నల్లగొండలో ఉంటున్నాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.



రోడ్డు ప్రమాదంతో జాతీయ రహదారిపై నిలిచిన వాహనాలు

తరుచూ సంఘటనలు

దండుమల్కాపురం శివారులో గతంలోనూ ఇలాంటి ప్రమాదాలు జరిగాయి. ఆందోల్‌మైసమ్మ దేవాలయం పరిసరాల్లో రోడ్డు దిగువకు ఉండడంతో వాహనాల వేగం కూడా అధికంగానే ఉంటుంది. దానికి తోడు జాతీయ రహదారి పక్కనే వివిధ రకాల కారణాలతో వాహనాలను ఆపడంతో తరుచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. గతేడాది ఆగి ఉన్న లారీని మరో లారీ ఢీకొన్న ఘటనలో పలువురు గాయపడ్డారు.

సలీం సమయపాలనకు పేరు

● డ్యూటీ అంటే ప్రాణం, ప్రయాణికులంటే మమకారం

● స్టీరింగ్‌పైనే ప్రాణాలు కోల్పోయిన ఆర్టీసీ డ్రైవర్ సలీంపాషా



సలీంపాషా

నల్లగొండ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ అభివృద్ధి చెందాలంటే ఉద్యోగుల సమిష్టి కృషితోనే సాధ్యమనేది ఆయన భావన. సంస్థ ఎదుగుదలలో ఆర్టీసీలోని ఇతర ఉద్యోగులతో పాటు డ్రైవర్ల పాత్ర కూడా కీలకమని భావిస్తుంటారు. సమయపాలన పాటించడంలో ఆయనకు ఆయనే సాటి. ఇది సోమవారం యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలో లారీని ఢీకొని మృతి చెందిన ఆర్టీసీ డ్రైవర్ సలీం పాషా వ్యక్తిత్వం. చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన సయ్యద్ సలీంపాషాకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. సలీంపాషా తన కుటుంబంతో నల్లగొండ పట్టణంలోని పాతబస్తీలో నివాసం ఉంటున్నారు. సలీం సోదరుడు ఖలీం పాషా ఆర్టీసీలోనే డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. 1999లో ఆర్టీసీలో క్యాజువల్ ఉద్యోగిగా చేరి ఉత్తమ డ్రైవర్‌గా పనిచేసి రెగ్యూలర్ అయ్యారు. ఆయనది నిబద్ధతతో పనిచేసే మనస్తత్వం. విధి నిర్వహణ అంటే ఆయన ప్రాణంగా భావిస్తుంటారు. బస్సు నడిపే సమయంలో ప్రయాణికులతో మమేకమవుతూ మమకారం చూపిస్తుంటారు. అనేక సార్లు ఉత్తమ డ్రైవర్‌గా అవార్డులను సలీంపాషా అందుకున్నారు. ఏ కాలమైనా సరే ఏ టైంలో డ్యూటీ వేసినా విధులపై ప్రేమతో ఆయన వెంటనే డ్యూటీకి హాజరయ్యే వారని తోటి ఉద్యోగులు తెలిపారు. సయ్యద్ సలీంపాషా విధి నిర్వహణలోనే ప్రాణాలుకోల్పోవడం ఆయన గురించి తెలిసిన ప్రతి ఒక్కరినీ కలచివేస్తోంది. సలీంపాషా మృతితో పాతబస్తీలో విషాదఛాయలు అలుముకున్నాయి. సలీం సొంత సోదరుడు ఖలీంపాషాతో పాటు వరుసకు సోదరులు అయ్యే మరో నలుగురు కూడా డ్రైవర్లుగా ఆర్టీసీలో విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం.



స్టీరింగ్‌పైనే ఒరిగిన సలీంపాష మృతదేహాన్ని తీసేందుకు ప్రయత్నిస్తున్న ప్రయాణికులు,

దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం
అభివృద్ధి ప్రణాళికలు

● 'ఆంధ్రజ్యోతి'తో మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్



మిర్యాలగూడ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా దీర్ఘకాలిక ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి ప్రణాళికలు చేపడుతున్నట్లు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును ఆంధ్రజ్యోతికి వివరించారు.

రూ. 600 కోట్ల పనులకు శంకుస్థాపనలు

నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.600 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశా. నార్కట్‌పల్లి-అద్దంకి రహదారిపై రూ.150 కోట్లతో నాలుగు ఫ్లైఓవర్లు, అండర్‌పాసింగ్‌ల నిర్మాణానికి, రూ.450 కోట్లతో ఐదు ఎత్తిపోతల పనులకు శంకుస్థాపన చేశాం. కేంద్ర పర్యావరణ అనుమతులు రాక ఆగిన యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్‌కు ప్రభుత్వం అనుమతులు తెచ్చి త్వరగా పనులు పూర్తి చేయించి సీఎం రేవంత్‌రెడ్డితో రెండో యూనిట్‌ను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశాం. దామరచర్ల నుంచి యాదాద్రి పవర్ ప్రాజెక్టు వరకు రూ.200 కోట్లతో నాలుగు లేన్ల రహదారి నిర్మాణానికి ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఏడాదిలో రోడ్డు నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం. ఏరియా ఆసుపత్రిలో పేద రోగులకు డయాలసిస్ సేవలు మెరుగుపరిచేందుకు ఐదు యంత్రాలు ఏర్పాటు చేయించాం.

సంక్షేమ పథకాలతో మేలు

ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేదవర్గాల ప్రజలకు మేలు జరిగింది. గృహలక్ష్మి పథకం ద్వారా నియోజకవర్గంలో 69,604 మందికి రూ.2.62 కోట్ల మేర లబ్ధి జరిగింది. రైతు రుణమాఫీ కింద 27,515 మంది రైతులకు రూ.177.68 కోట్లు రుణవిముక్తి జరిగింది. ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ద్వారా 97,63,912 మంది ప్రయాణించారు.

భవిష్యత్‌లో మరిన్ని అభివృద్ధి పనులు

ఏరియా ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రి స్థాయికి పెంచేందుకు కృషి చేస్తా. 25 ఎకరాల్లో చింతపల్లి వద్ద ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు, రూ.10 కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నా. ఏళ్ల తరబడి పట్టణ వాసులకు ఇబ్బందిగా తయారైన డంపింగ్ యార్డ్‌ను సుమారు 40 ఎకరాల్లో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నా.

పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతా

● 'ఆంధ్రజ్యోతి'తో ఎమ్మెల్యే వేముల వీరేశం



నార్కట్‌పల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): రెండు తెలుగు రాష్ట్రాలను కలిపే ప్రధాన జాతీయ రహదారిపై అతిపెద్ద నిడివితో ఉన్న నకిరేకల్ నియోజకవర్గాన్ని వచ్చే నాలుగేళ్లలో పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దేందుకు సర్వతో ముఖాభివృద్ధిగా కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. అదేవిధంగా ప్రజా ఆకాంక్షలను నెరవేర్చేదిశగా సేవలందిస్తానన్నారు. ఎమ్మెల్యేగా రెండవ పర్యాయం గెలుపొంది ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

బీ.వెల్లెంల పనుల్లో వేగం పెంచి ప్రారంభించాం

సుమారు లక్ష ఎకరాలకు సాగునీరందించే బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం పనుల్లో వేగం పెంచాం. కాల్వలు మినహా ప్రాజెక్టును పూర్తిచేసి సీఎం రేవంత్‌రెడ్డితో ప్రారంభించుకొని ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం నాకు ఆనందంగా ఉంది. అదేస్ఫూర్తితో అయిటిపాముల ఎత్తిపోతల ప్రాజెక్టు భూసేకరణకు సంబంధించి కోర్టు కేసులు ఉన్నాయి, వాటిని అధిగమించి భూసేకరణకు నిధులు కేటాయించేలా చేస్తా.ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, ఎర్రకాల్వల పూర్తికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. పిల్లాయిపల్లి కాల్వల పూడికను ప్రజల సహకారంతో సొంతంగా 3 వాహనాలతో చేయించి రామన్నపేట, చిట్యాల మండలంలో మేజర్ చెర్వులను నింపగలిగాం. అదే బీఆర్ఎస్ పాలనలో కార్యకర్తల కోసమన్నట్లుగా టెండర్లు పిలిచారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ రావడం సంతోషం

నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా రూ.200 కోట్లతో నిర్మించే ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను మంజూరు చేయించా. ఉద్దీపన సంస్థ ద్వారా కార్యకలాపాలను కొనసాగిస్తున్న నాకు ఇది వ్యక్తిగతంగా సంతోషించే అంశం. అదేవిధంగా రూ.100 కోట్లతో ఆర్‌అండ్‌బీ రోడ్లకు నిధులు మంజూరు చేయించా. పాఠశాలల భవనాలకు ఎస్‌డీఎఫ్ కింద రూ.10 కోట్లు, డ్రైనేజీల నిర్మాణానికి పీఆర్ నిధులు మంజూరు చేయిస్తా.

ఇండస్ట్రీ హబ్‌గా మారుస్తా

వచ్చే నాలుగేళ్లలో ఓ ప్రణాళికాబద్ధంగా నకిరేకల్ నియోజకవర్గాన్ని పారిశ్రామిక హబ్‌గా మారుస్తా. కాలుష్య రహిత పరిశ్రమలను ఇక్కడకు వచ్చేలా చేసి ప్రాంత అభివృద్ధితో పాటు వేలాది మందికి ఉద్యోగాలు వచ్చేలా దృష్టి పెట్టా. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను తీసుకువచ్చి ఉపాధి కల్పిస్తా. ఆర్ఆర్ఆర్‌తో రాబోయే రోజుల్లో ఖచ్చితంగా పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు జాతీయ రహదారిపై అవస్థాపనా సౌకర్యాలున్న నకిరేకల్ నియోజకవర్గం వైపు చూస్తాయన్న విశ్వాసం నాకు బలంగా ఉంది.

నార్కట్‌పల్లి డిపోకు పూర్వవైభం

నార్కట్‌పల్లి డిపోకు పూర్వవైభవాన్ని ప్రకటనలకే పరిమితం కానివ్వ. భవిష్యత్‌లో డిపో ఎత్తివేస్తారన్న ప్రచారం అంతా దుష్ప్రచారమే. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆర్టీసీలో ఓఆర్ పెరిగింది. బస్సుల సంఖ్యను పెంచాల్సిన అవసరమున్న తరుణంలో డిపో ఎత్తివేస్తారన్న ప్రచారం అవగాహనరాహిత్యమే.

తెలంగాణ ఏర్పాటులో
క్రియాశీలక పాత్ర పోషించా

● శ్రీకృష్ణ కమిషన్ ముందు తెలంగాణ ఆవశ్యకతను వెల్లడించా

● రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్



హుజూర్‌నగర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తాను క్రియాశీలక పాత్ర పోషించినందుకు గర్వంగా ఉందని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించి శ్రీకృష్ణ కమిషన్ ఎదుట తెలంగాణ ఆవశ్యకత, అవసరాలను వెల్లడించానన్నారు. అప్పటి యూపీఏ ప్రభుత్వం తెలంగాణ నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున కమిటీ సభ్యుడిగా తనను నియమించిందన్నారు. తెలంగాణ భౌగోళిక అవసరాలు, చారిత్రాత్మక నేపథ్యంపై శ్రీకృష్ణ కమిషన్‌కు వివరించినట్లు తెలిపారు. యూపీఏ చైర్‌పర్సన్‌గా ఉన్న సోనియాగాంధీ నిర్ణయాల ప్రకారమే లోక్‌సభ, రాజ్యసభలలో తెలంగాణ బిల్లు నెగ్గిందన్నారు. దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిందన్నారు. హైదరాబాద్‌తో కూడిన తెలంగాణ సోనియాగాంధీ చలవేనని స్పష్టం చేశారు. ఐదవ ఆప్షన్ ద్వారా హైదరాబాద్‌తో కూడిన తెలంగాణ సాధించుకున్నామన్నారు. పార్లమెంట్‌లో అనేక రాజకీయ పార్టీలు అభ్యంతరాలు వ్యక్తం చేసినా యూపీఏ చైర్‌పర్సన్‌గా సోనియా చేసిన కృషి ఫలితమే తెలంగాణ అన్నారు.

రూపు మార్చలేదు..
ఇదే అసలైన తెలంగాణ తల్లి రూపు

● అసెంబ్లీలో ఎమ్మెల్యే మందుల సామేలు




మోత్కూరు, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అంటున్నట్టుగా తెలంగాణ తల్లి విగ్రహం రూపు మార్చలేదని, ఇప్పుడు రూపొందించిన విగ్రహమే అసలైన తెలంగాణ తల్లి రూపమని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌పై విరుచుకుపడ్డారు. ఆనాడు బీఆర్ఎస్ వారు ఏదో బొమ్మను తయారుచేసి అదే తెలంగాణ తల్లి అని మనసులో అనుకున్నారని, ఆ విగ్రహానికి చట్టబద్ధత ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ఏ ఒక్కరి వల్లో రాలేదన్నారు. సుమారు 60 ఏళ్ల పోరాట ఫలితమన్నారు. సకల జనులు రోడ్డెక్కి పోరాడితే, తన నియోజకవర్గ బిడ్డ కాసోజు శ్రీకాంత్‌చారితో పాటు ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేస్తే, ఆ నాటి యూపీఏ చైర్‌పర్సన్ సోనియగాంధీ ఇస్తే తెలంగాణ వచ్చిందన్నారు. సకల జనుల పోరాట ఫలితంగా వచ్చిన తెలంగాణను తమ కుటుంబమే తెచ్చినట్టుగా చెప్పుకోవడం వల్లే ప్రజలు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించారన్నారు. బీఆర్ఎస్ అంటున్నట్టుగా తెలంగాణ పేరు మారలేదు, తెలంగాణ తల్లి రూపు మారలేదన్నారు. ఆనాటి ఉద్యమ కాలంలో ఆర్టీసీ బస్సుపై తానే స్వయంగా ఏపీ బదులు టీజీ అని రాశానని, అప్పుడు తనను పోలీసులు అరెస్టు చేశారన్నారు. తెలంగాణ అంటే టీజీ అన్న ప్రజల ఆకాంక్షకు తానే ప్రత్యక్ష సాక్షినన్నారు.

గంజాయి పట్టివేత

మోతె, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా మోతె మండలంలో గంజాయి విక్రయిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఒడిశా రాష్ట్రానికి చెందిన హంతాల సుభాష్ ఖమ్మం జిల్లా కేంద్రానికి చెందిన బత్తుల హరీష్, బత్తుల విరాట్‌లకు కొంతకాలంగా గంజాయిని విక్రయిస్తున్నారు. ఈ నెల 5వ తేదీన సుభాష్ వద్ద నుంచి బ్రౌన్‌కలర్ గంజాయి 1.640 కిలోల పొట్లాలను కొనుగోలు చేశారు. ఆ గంజాయిని మోతె మండల కేంద్రానికి చెందిన ఇరువురు, రావిపహాడ్ గ్రామానికి చెందిన మరో ఇద్దరికి విక్రయించేందుకు ఖమ్మం నుంచి బత్తుల విరాట్, బత్తుల హరీష్, షేక్ హుస్సేన్, భాషా కలిసి రెండు స్కూటీలపై బయలుదేరారు. మండలంలోని మామిళ్లగూడెం పక్కనున్న వెంచర్‌లో ఉన్న వీరిని నమ్మదగిన సమాచారం మేరకు దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన వారి నుంచి రూ.40వేల విలువైన గంజాయి పొట్లాలు, ఐదు ఫోన్లు, మూడు వాహనాలను స్వాధీనం చేసుకొని రెవెన్యూ అధికారుల సమక్షంలో పంచనామా నిర్వహించి రిమాండ్‌కు తరలించారు. వీటి విలువ రూ.7లక్షల పైబడి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐలు మల్సూర్ అలీ, నిర్మల, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

టైరు పేలి.. డివైడర్‌ను ఢీకొని..

● మరో మార్గంలోకి తిరిగిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు



చిట్యాలరూరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులో ఆదివారం అర్ధరాత్రి జాతీయ రహదారిపై ఓ ప్రైవేట్ ట్రావెల్స్ టైరు పేలడంతో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. అదుపుతప్పిన బస్సు మరో మార్గంలో దూసుకెళ్లి చెట్ల పొదల్లోకి వెళ్లింది. ఈ ఘటనలో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. వాహనదారులు తెలిపిన వివరాల ప్రకారం ఇంటర్‌సిటీ స్మార్ట్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఆదివారం రాత్రి 42మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి విజయవాడకు బయలుదేరింది. 12 గంటల సమయంలో చిట్యాల మండలం పెద్దకాపర్తి శివారులోని కావేరీ కాటన్ జిన్నింగ్ మిల్ సమీపంలోకి రాగానే బస్సు ముందు టైరు పేలింది. దీంతో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. మరోమార్గం విజయవాడ నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్లే మార్గంలోకి వెళ్లి రహదారి పక్కనే ఉన్న చెట్ల పొదల్లోకి దూసుకెళ్లి అక్కడ ఉన్న ప్రైవేట్ వెంచర్ ప్రహరీని ఢీకొట్టి ఆగింది. ప్రయాణికులు ఒక్కసారిగా సీట్లలోంచి ఎగిరి పడడంతో హాహాకారాలు చేశారు. నల్లగొండ జిల్లా నకిరేకల్‌కు చెందిన బస్సు డ్రైవర్ మురుపురి రాంరెడ్డి తీవ్రంగాగాయపడ్డారు. కొందరు ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు. వారిని చికిత్సనిమిత్తం చౌటుప్పల్‌లోని ప్రభుత్వఆస్పత్రికి తరలించారు. అనంతరం ప్రయాణికులు వేరే వాహనాల్లో తమ గమ్య స్థానాలకు వెళ్లారు.

తప్పిన పెను ప్రమాదం

బస్సు డివైడర్‌ను ఢీకొట్టి రోడ్డు అవతలి వైపునకు దూసుకెళ్లే సమయంలో మరో బస్సు మరో మార్గంలోకి మళ్లింది. ప్రమాద సమయంలో హైదరాబాద్ వైపునకు వెళ్లే మార్గంలో వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి మరో మార్గంలోకి దూసుకెళ్లి ఉంటే భారీ నష్టం జరిగేదని స్థానికులు చర్చించుకున్నారు. ఈ సంఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

మహా కుంభ మేళాకు ప్రత్యేక రైళ్లు

7 రోజుల ప్యాకేజీ... భువనగిరిలో హాల్ట్

భువనగిరి టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): వచ్చే ఏడాది జనవరి 10 నుంచి ఫిబ్రవరి 22 వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహించే మహాకుంభ మేళాలో పాల్గొనే తెలుగు భక్తుల కోసం మహాకుంభ పుణ్యక్షేత్ర యాత్ర భరత్‌వర్ష్ రైళ్లను నడుపుతున్నట్లు ఇండియన్ రైల్వే క్యాటరింగ్ టూరిజం కార్పొరేషన్ లిమిటెడ్(ఐఆర్‌సీటీసీ) ప్రతినిధి పవన్‌కుమార్ సెంగార్ తెలిపారు. సోమవారం భువనగిరి రైల్వేస్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మేరకు మొదటి ప్రత్యేక రైలు జనవరి 19న సికింద్రాబాద్‌లో ప్రారంభమై తిరిగి 26న సికింద్రాబాద్‌కు చేరుకుంటుందన్నారు. ప్రయాగ్‌రాజ్‌తో పాటు కాశీ, అయోధ్య ఆలయాల దర్శనం కూడా ఉంటుందన్నారు. 5 నుంచి 11 సంవత్సరాల పిల్లలకు, అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టుల కుటుంబాలకు 5 శాతం రాయితీ ఉంటుందన్నారు. ప్రత్యేక రైళ్లు భువనగిరి, జనగాం తదితర రైల్వేస్టేషన్లలో ఆగుతాయన్నారు. మరిన్ని వివరాలకు 9281030750, 9281030711 ఫోన్‌నెంబర్లలో సంప్రదించాలన్నారు. వెబ్‌సైట్ http://www.irctctourism. com ద్వారా టికెట్లను బుక్ చేసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా బ్రోచర్ విడుదల చేశారు. రైల్వేస్టేషన్ మాస్టర్ సుబ్బారావు, డీఈవో నరేష్‌బాబు, టూరిజం మానిటర్ శ్రీకాంత్, పాల్గొన్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

తుర్కపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం ముల్కలపల్లి సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. మండలకేంద్రానికి చెందిన పత్తి దశరథ(30) బైక్‌పై ముల్కలపల్లి గ్రామానికి వెళ్తుండగా భువనగిరి వైపు నుంచి ఎదురుగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో దశరథకు తీవ్రగాయాలు కాగా స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని అతడిని భువనగిరి ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తలించగా అక్కడ చికిత్సపొందుతూ దశరథ మృతి చెందాడు. ఆయన భార్య అనిత సోమవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తక్యుద్దీన్ తెలిపారు. దశరథకు కుమార్తె, కుమారుడు ఉన్నారు. కారును పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

విధ్వంసం నుంచి వికాసం వైపు పయనం



సూర్యాపేట టౌన్, (ఆంధ్రజ్యోతి):రాష్ట్రంలో గత బీఆర్ఎస్ పాలన చేసిన విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది. ఇచ్చిన ఆరు గ్యారెంటీలను దాదాపు అమలు చేస్తున్నాం. ఏడాది కాలంలో సంతృప్తికరమైన పాలన కాంగ్రెస్ అందించింది. మరో నాలుగేళ్లలో ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలు కూడా అమలు చేస్తామనే విశ్వాసం ఉంది. ఏడాది పాలనపై ప్రజలు సంతోషంగా ఉన్నారు. నాలుగేళ్లలో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్‌గా నిలవనుంది. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేపట్టడం హర్షణీయం.

● చెవిటి వెంకన్నయాదవ్, సూర్యాపేట డీసీసీ అధ్యక్షుడు.

ఆచరణకు సాధ్యం కాని హామీలతో మోసం



సూర్యాపేట టౌన్, (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి ంది. కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్క హామీ కూడా అమలుకు నోచుకోలేదు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వంలో అమలు కాక ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు రుణమాఫీ, భరోసా అందేపరిస్థితి లేదు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు పూర్తిగా అమలు కాలేదు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు సంతృప్తిగా లేరు. ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేయాలి.

● బడుగుల లింగయ్యయాదవ్, బీఆర్ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు

ఇచ్చిన హామీల అమలుపై చిత్తశుద్ధి లేదు



సూర్యాపేట టౌన్, (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల అమలుపై చిత్తశుద్ధి లేదు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనలో కొత్త అంశాలను తీసుకొచ్చి సమస్యలను తెచ్చుకుంది. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఇచ్చిన హామీలు అమలు జరగలేదు. మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీని స్వాగతిస్తు న్నాం. అదే సమయంలో అర్హులందరికీ పథకాలు వర్తింపజేసేలా చూడాలి. ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చి అమలు చేయకుండా తప్పించు కుంటున్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య వాతావరణం, స్వేచ్ఛా వాతావరణం కనిపించడం లేదు.

● మల్లు నాగార్జునరెడ్డి, సీపీఎం సూర్యాపేట జిల్లా కార్యదర్శి.

ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తాం



సూర్యాపేట టౌన్, (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేలా ఒత్తిడి తీసుకువస్తాం. కాంగ్రెస్ ఏడాది పాలన కొంత మేర బాగుంది. లోటు బడ్జెట్ నుంచి అభివృద్ధి వైపు అడుగులు పడుతున్నాయి. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి. అదే విధంగా గత ప్రభుత్వం మాదిరిగానే ప్రశ్నించిన వారిని పోలీసులు అరెస్టు చేయడం విచారకరం. ప్రధానంగా నీటి పారుదల ప్రాజెక్టులన్నింటినీ సకాలంలో పూర్తిచేయాలి. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం రేషన్‌కార్డులను ప్రామా ణికంగా తీసుకోవడం వలనే రుణమాఫీ పూర్తికాలేదు. ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేయాలి.

● బెజవాడ వెంకటేశ్వర్లు, సీపీఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి.

ప్రజల నమ్మకాన్ని కాపాడుకోవాలి



సూర్యాపేట టౌన్, (ఆంధ్రజ్యోతి): ప్రజల నమ్మకంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మకాన్ని కాపాడుకోవాలి. ఏడాది పాలనలో కిందిస్థాయి నుంచి పాలనలో చాలా సంస్కరణలు రావాల్సి ఉంది. ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు అర్హులకు అందరికీ న్యాయం చేయాల్సి బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కాస్మోటిక్ చార్జీల పెంపు, విద్యా కమిషన్ ఏర్పాటు, ధరణి చట్టంలో మార్పులు, యూనివర్సిటీల్లో వీసీల నియామకాలను అభినందిస్తున్నాం. ఎన్నికల్లో ప్రజలు ఏ నమ్మకంతో గెలిపించారో అదే నమ్మకంతో ప్రభుత్వం పథకాలు అమలు చేసి వారి అభివృద్ధికి కృషిచేయాలి. అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలి.

● కుంట్ల ధర్మార్జున్, టీజేఎస్ సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జి

మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్



హుజూర్‌నగర్, (ఆంధ్రజ్యోతి): మాయమాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఎన్నికల ముందు కల్యాణలక్ష్మి పథకం ద్వారా మహిళలకు తులం బంగారం ఇస్తామని మోసం చేశారు. ఏడాది గడిచినా తులం బంగారం సంగతి దేవుడెరుగు... కల్యాణలక్ష్మి పథకం సగం మందికి పైగా రాలేదు. మహిళలకు రూ.2500లు ఇస్తామన్నారు. కౌలు రైతులకు రూ.12వేలు ఇస్తామని మోసం చేశారు. రైతుభరోసా రూ.15వేలు ఇస్తామని మాటలు చెప్పారు కానీ ఇవ్వలేదు. రెండులక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు కాలేదు. మహిళలకు 500కే సిలిండర్ ఇస్తామని మొండిచేయి చూపారు.

● బొబ్బా భాగ్యరెడ్డి, సూర్యాపేట జిల్లా బీజేపీ అధ్యక్షుడు.

ప్రజా పాలన సాగిస్తున్న కాంగ్రెస్



మోత్కూరు, (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌ను గెలిపించిన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజాపాలన సాగిస్తోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500లకు వంట గ్యాస్ సిలిండర్ అంది స్తోంది. రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసింది. జిల్లాల్లో సుమారు రూ.1650కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టింది. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న బునాదిగాని కాల్వకు రూ.266.65 కోట్లు మంజూరు చేసి టెండర్లు కూడా పిలిచింది. ప్రభుత్వానికి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి బీఆర్ఎస్, బీజేపీ జీర్ణించుకోలేక పోతున్నాయి.

● అండెం సంజీవరెడ్డి, కాంగ్రెస్ యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షుడు

రేవంత్ పాలనలో అభివృద్ధి విధ్వంసమైంది



మోత్కూరు, (ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం కేసీఆర్ పదేళ్లలో సాధించిన అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ఏడాది పాలనలో విధ్వంసమైంది. అమలు సాధ్యమవుతుందా లేదా అని ఆలోచించకుండా, అలవికాని హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకుని, అధికారంలోకి వచ్చాక ఇప్పుడు రాష్ట్రం అప్పుల్లో ఉందంటూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్న విషయం కాంగ్రెస్‌కు, అప్పుడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న భట్టి విక్రమా ర్కకు తెలియదా.?. ప్రభుత్వ ఖజానాకు వచ్చే నిధులకు తోడు మాజీ సీఎం కేసీఆర్ చతురతతో కొంత అప్పు తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం వైపు నడిపించారు.

కంచర్ల రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షుడు

ఏడాది పాలనలో జిల్లాకు ఒరిగిందేమీ లేదు




భువనగిరి టౌన్, (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ఏడాది పాలనతో జిల్లాకు ఒరిగింది ఏమీ లేదు. 11టీఎంసీ సామర్థ్యంతో నిర్మించిన బస్వాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు పెండింగ్‌లో ఉన్న రూ.500కోట్ల నష్ట పరిహారం చెల్లించి రిజర్వాయర్ ద్వారా సాగునీరు అంది స్తామన్న ప్రభుత్వం కేవలం రూ.50కోట్లను మాత్రమే విడుదల చేయడంతో అంత తక్కువ మొత్తాన్ని ఎవరికి చెల్లించాలో అర్థం కాక అధికారులు బ్యాంకు ఖాతాల్లోనే ఉంచారు రూ.295కోట్లతో బునాదిగాని, బొల్లెపల్లి, ధర్మారెడ్డి తదితర మూసీ కాల్వల ఆధునీకరణ పనులు చేపడతామని ప్రతిపాదనలకే పరిమితమైంది.

● పాశం భాస్కర్, బీజేపీ యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షుడు.

ఆధునిక దేవాలయానికి 69 వసంతాలు



1955లో సాగర్ డ్యాం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ప్రధాని నెహ్రూ



పరంజాలపై కూలీల శ్రమైక జీవన సౌందర్యం(ఫైల్)

అన్నదాతల ఆధునిక దేవాలయంగా ప్రసిద్ధి చెందిన సాగునీటి ప్రాజెక్ట్ నాగార్జునసాగర్‌కు పునాదిరాయి పడి నేటితో 69 ఏళ్లు. 1955 డిసెంబరు 10న 'ఇది భారత ప్రజ సౌభాగ్య మందిరానికే శంకుస్థాపన, సహేతు హిమాచల పర్యంతం నిర్మించుకుంటున్న నవ దేవాలయానికి ఇది చిహ్నం'గా అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఈ ప్రాజెక్టు పనులను ప్రారంభించారు. ఆ పవిత్ర కార్యం పూర్తయి 70వ వసంతంలోకి సాగర్ ప్రాజెక్ట్ అడుగిడింది.

(ఆంధ్రజ్యోతి-నాగార్జునసాగర్)

మానవ మేథో వికాసానికి ప్రతీక, దేశ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి అత్యుత్తమ కీర్తి చంద్రిక, శ్రమశక్తిని రుజువు చేసిన కరదీపిక నాగార్జునసాగర్ ప్రాజెక్టు. తెలుగు రాష్ట్రాలను అన్నపూర్ణగా పైరుపచ్చలతో సింగారించి, మాగాణిని తీర్చిదిద్దిన అత్యద్భుత నిర్మాణ సౌధం ఈ ప్రాజెక్ట్. భారతదేశ ఇంజనీర్ల ప్రతిభకు, ప్రజల శ్రమశక్తికి నిదర్శనం సాగర్ ప్రాజెక్టు.

ముక్త్యాల రాజు కలల ప్రాజెక్టు

కృష్ణా జిల్లా జగ్గయ్యపేట సమీపంలో ముక్త్యాల కోట కృష్ణా నదీకి ఎత్తయిన ప్రాంతంలో ఉంటుంది. అక్కడి నుంచి నదీ ప్రవాహాన్ని వీక్షించవచ్చు. ఓ రోజు నదీ ప్రవాహాన్ని వీక్షిస్తున్న ముక్త్యాల రాజు రాజారామగోపాలకృష్ణ మహేశ్వరప్రసాద్ నీరంతా వృథా పోకుండా ఓ ఆనకట్ట కట్టాలని భావించారు. వెంటనే 1908లో కర్నల్ ఎల్లిస్, కర్నల్ సీటీ మార్లింగ్స్ అనే బ్రిటిష్ ఇంజనీర్లను రప్పించారు. విజయవాడ నుంచి 40 మైళ్ల దూరంలోని పులిచింతల వద్ద ఒక ఆనకట్ట నిర్మాణానికి వీలుందని వారు ప్రాజెక్టు రిపోర్టు ఇచ్చారు. కానీ అక్కడ నిర్మాణం జరుగలేదు. అయితే కొంతకాలం తర్వాత పెద్ద ప్రాజెక్టుకు రూపకల్పన చేయాలని రాజా వారు భావించి ఆయనే స్వయంగా నల్లమల అడవులలో స్థలసేకరణకు బయలుదేరారు. ఈ ప్రయాణంలో రాజా వారిని కేఎల్ రావు, వావిలాల గోపాలకృష్ణయ్య, రిటైర్డ్ చీఫ్ ఇంజనీరు వంటి ప్రముఖులు సహకరించారు. ఎన్నో వ్యయ ప్రయాసల తర్వాత ప్రస్తుతం ప్రాజెక్టు కట్టిన ప్రదేశాన్ని కనుగొన్నారు. అక్కడ ప్రాజెక్ట్ నిర్మాణానికి మైసూర్ రిటైర్డ్ చీఫ్ ఇంజనీరు నర్సింహయ్యను, ఇంజనీరు గోపాలచార్యులతో రిపోర్టులను చేయించారు. తెలంగాణలో 10 లక్షల ఎకరాలు, ఆంధ్రలో 18 లక్షల ఎకరాలు సాగయ్యేలా నివేదిక తయారుచేశారు. అయితే ఈ ప్రాజెక్టు నిర్మాణానికి మద్రాసు ప్రభుత్వం అంగీకరించలేదు. శ్రీశైలంపైన కృష్ణా, పెన్నార్ ప్రాజెక్టును నిర్మించి నీటిని మద్రాసుకు తరలించే ప్రయత్నంలో ఉండటంతో వారు ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అంగీకరించలేదు.

కదిలించిన పోస్టుకార్డులు

మద్రాసు ప్రభుత్వం ప్రాజెక్టుకు సమ్మతించకపోవడంతో రాజావారు ప్రజల నుంచి ఉద్యమం తీసుకువచ్చారు. కృష్ణా తీరవాసులు సంక్షేమ సంఘం ఏర్పాటు చేసి దానికి చల్లపల్లి రాజా శివప్రసాద్‌ను అధ్యక్షుడిని చేశారు. అప్పుడు ప్రజలకు తలా పావుల ఇచ్చి కేంద్ర ప్రభుత్వానికి టెలిగ్రామ్స్ పంపారు. ఆ టెలిగ్రామ్స్ అన్ని గదిలో నిండిపోయాయి. దీంతో ఈ విషయంపై వావిలాల గోపాలకృష్ణయ్య ఢిల్లీ వెళ్లి ప్లానింగ్ కమిషన్ మంత్రి గుల్జారీలాల్ నందను కలిసి ఒప్పించడంతో కేంద్ర ప్రభుత్వం ఖోస్లా కమిటీని నియమించింది.

ఆర్చీలు ఏర్పాటు చేసి, అడవిని తొలిచి

ఖోస్లా వస్తున్నాడని తెలుసుకున్న రాజా వారు అప్పుడే విజయవాడ నుంచి 260 మైళ్ల పొడవున 100 ఆర్చీలు పెట్టి స్వాగత ద్వారాలు, 60 కార్లు ఏర్పాటుచేశారు. కరపత్రాలు వేయించి ప్రజలను సమీకరించారు. ఖోస్లా స్థల పరిశీలనకు ఇబ్బందులు లేకుండా తలగుడ్ల అనంతయ్య అనే వ్యక్తి బెల్లకొండపాలెం గ్రామస్థుల సహకారంతో అడవిలో జీపు పోయే దారిని 14 మైళ్లు తయారు చేయించారు. అప్పుడు ఖోస్లా నందికొండ ప్రాంతాన్ని పరిశీలించి ఇది భగవంతుడు మీకు ఇచ్చిన వరం అని ప్రశంసించాడు. ఆ స్థలాన్ని, లోయలను చూసి ఖోస్లా ముగ్ధులై, ప్రాజెక్టుకు అనుకూలంగా నివేదిక ఇచ్చారు. అనంతరం అప్పటి గవర్నర్ త్రివేది నెహ్రూతో చర్చించి ఆమోదించారు. 1954 డిసెంబరు 17న గవర్నర్ నందికొండ ప్రాజెక్టు నిర్మాణ నిర్ణయాన్ని ప్రకటించారు. ఆంధ్ర, హైదరాబాద్ ప్రభుత్వాలు ప్రాజెక్టు నిర్మాణానికి చేతులు కలిపాయి. అపర భగీరథుడిగా రాజా వారిని ప్రజలు కీర్తించారు. దీంతో 1955 డిసెంబరు 10న ప్రాజెక్టుకు అప్పటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన చేశారు. అయితే 1956లో పనులు ప్రారంభించగా, 1967 ఆగస్టు 4వ తేదీన ప్రధాని ఇందిరాగాంధీ(నిర్మాణం పూర్తికాకముందే) కాల్వలకు నీటి విడుదల చేశారు. 1974లో ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యింది.

డ్యాంను సందర్శించిన ప్రముఖులు

జవహర్‌లాల్ నెహ్రూ, లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, వీవీ గిరి, కాసు బ్రహ్మారెడ్డి

స్మారక స్థూపం

ప్రాజెక్టు నిర్మాణంలో రాళ్లెత్తిన కూలీలు, మేథస్సును పంచిన అధికారులు ,ప్రాణత్యాగం చేసిన వందలాది మంది అమరుల త్యాగాలకు గుర్తుగా 2005 ప్రాజెక్టు స్వర్ణోత్సవాల సందర్భంగా స్మారక స్థూపం నిర్మించారు.

సాగర్ ప్రాజెక్ట్ ఎస్పీఎఫ్ ఆర్‌ఐగా శ్రీనివాసరావు

నాగార్జునసాగర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి):నాగార్జునసాగర్ ప్రాజెక్టు భద్రత సిబ్బంది ఎస్పీఎఫ్ ఆర్‌ఐగా శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన భాస్కర్‌రెడ్డి బదిలీపై ఆర్‌బీఐకి వెళ్లారు. ఆర్‌బీఐ నుంచి శ్రీనివాసరావు బదిలీపై సాగర్‌కు వచ్చారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



శివయ్య(ఫైల్)

వలిగొండ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండలంలో అనుమానాస్పదస్థితిలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ యుగేందర్ గౌడ్, మృతుడి బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బీబీనగర్ మండలం మాదారం గ్రామానికి చెందిన సందెల శివయ్య(44) వృత్తిరీత్యా ఆటో డ్రైవర్. అతడి భార్య శారద రేషన్‌డీలర్‌గా చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ దంపతులకు సంజన, కివి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ నెల 8న వలిగొండ మండలం వేములకొండకు ప్రయాణికులను కిరాయికి దించడానికి వెళ్తున్నట్లు కుటుంబ సభ్యులకు చెప్పి శివయ్య వెళ్లాడు. ఎంతకూ తిరిగి రాలేదు. సోమవారం ఏదుల్లాగూడెం గ్రామ స్టేజి దాటాక రోడ్డు పక్కన శవమై కన్పించాడు. భార్య శారద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసున్నట్టు ఎస్ఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. శివయ్య ఆటో లభించలేదు. శివయ్య మృతి విషమం తెలియగానే భార్య శారద, తల్లి అకమ్మ, పిల్లలు బంధువులు మిత్రులు సంఘటనా స్థలానికి చేరుకొని కన్నీరుమున్నీరుగా విలపించారు.

యాదగిరికొండపై హరిహరులకు పూజలు



శివాలయంలో పూజలు జరుపుతున్న ప్రధానార్చకుడు నరసింహమూర్తి

భువనగిరి అర్బన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దివ్యక్షేత్రంలో హరిహరులకు సోమవారం విశేష పూజలు నిర్వహించారు. స్వయంభూ స్వామిఅమ్మవారికి వైష్ణవ పాంచరాత్రాగమరీతిలో, పర్వతవర్థిని రామలింగేశ్వరస్వామి శివాలయంలో స్ఫటికమూర్తులకు శైవాగమశాస్త్ర రీతిలో నిత్య కైంకర్యాలు నిర్వహించారు. కొండపై కొలువుదీరిన లక్ష్మీనారసింహుని శివాలయంలో పరమేశ్వరుని భక్తులు దర్శించుకున్నారు. ప్రధానాలయంలో సుప్రభాత సేవతో స్వామిఅమ్మవారిని మేల్కొల్పిన అర్చకులు మూలమూర్తులను వేద మంత్ర పఠనాలు, పంచామృతాలతో అభిషేకించి, తులసి దళాలతో అర్చించారు. మహాముఖ మండపంలో స్వామిఅమ్మవారికి సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. అష్టభుజి ప్రాకార మండపంలో ఉత్సవమూర్తులను దివ్యమనోహరంగా అలంకరించిన పూజారులు విశ్వక్సేనుడికి తొలి పూజలు చేపట్టి సుదర్శన హోమం, నిత్య కల్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం అలంకార వెండి జోడు సేవలు, సహస్రనామార్చనలు ఆగమశాస్త్రరీతిలో కొనసాగాయి. శివాలయంలోని ముఖమండపంలో స్ఫటిక మూర్తును అర్చకులు వేదమంత్ర పఠనాలు, మంగళవాయిద్యాల మధ్య పంచామృతాలతో అభిషేకించారు. శివ పార్వతుల ఉత్సమూర్తులకు పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించి తిరువీధుల్లో ఊరేగించారు. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ.19,47,866ల ఆదాయం సమకూరినట్లు ఈవో ఏ. భాస్కర్‌రావు తెలిపారు.

అమ్మోరికా

(5వ పేజీ తరువాయి)

అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ గెలవడంతో జాబ్ మార్కెట్ ఊపందుకోవడంతోపాటు షేర్ మార్కెట్ నిలదొక్కుకుంటుంది. అయితే గతంతో పోలిస్తే ఇప్పటికే పెరిగిన కాస్ట్ ఆఫ్ లివింగ్ మరింత పెరిగే అవకాశముంది. ఓవర్ క్రౌడ్ తగ్గించేందుకు నూతన ప్రభుత్వం తీసుకునే చర్యలు ఏ విధంగా ఉంటాయోనే సందేహాలు కలుగుతున్నాయి. ట్రంప్ నియమించే అధికారులు, కేబినెట్ విస్తరణలో ఆయన ఎంచుకుంటున్న మంత్రుల పేర్లు ఆందోళన కలిగిస్తున్నట్టు పలువురు ప్రవాసాంధ్రులు పేర్కొన్నారు.

వ్యాలీడ్ వీసాలున్న వారికి ఎటువంటి ఇబ్బందులుండవని, అగ్రదేశంలో స్థిరపడిన తెలుగువారు చెబుతున్నా, ట్రంప్ విధానాలతో మరింత అప్రమత్తంగా ఉండాలంటున్నారు. ఆయన విధానాలు అక్రమ వలసదారులతో పాటు విద్యార్థులకు, విజిటర్లకు ఇబ్బంది కలిగిస్తాయో, అమెరికా కలలను కరిగిస్తాయో వేచి చూడాల్సిందే.

పక్షం రోజులే ఉండాల్సి వస్తోంది



మాస్టర్స్ కోసం అమెరికా వచ్చి 20నెలలు అవుతోంది. స్ప్రింగ్ అకాడమిక్ సీజన్‌లో ఇండియా రావాలని టికెట్ బుక్ చేసుకున్న. 40 రోజులు అక్కడ ఉండేటట్లు ప్లాన్ చేసుకున్న. కానీ, మొన్ననే మెయిల్ వచ్చింది. జనవరి సెకండ్ వీక్‌లో ఇక్కడే ఉండాలంటూ కాలేజీ నుంచి మెసేస్ వచ్చింది. దీంతో 40 రోజుల టూర్‌ను 15 రోజులకే కుదించుకున్న. ప్రీపోన్ జర్నీకి అదనంగా ఖర్చయింది.

వంశీ కొండూరు, సిరక్యూస్, యూఎస్ఏ

అందరికీ అలర్ట్స్ అందుతున్నాయి



సెమిస్టర్ పరీక్షలయ్యాక ఇండియా వెళ్దామనుకున్నా. కానీ, స్థానికంగా ఉండాలని కళాశాల నుంచి అలర్ట్స్ అందుతున్నాయి. నూతన ప్రభుత్వం కొలువుదీరాక పరిస్థితులు ఎలా ఉంటాయో ఎవరికీ తెలియదు.2017లో అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వెనువెంటనే ఇమిగ్రేషన్ విధానాన్ని ట్రంప్ కఠినతరం చేశారు. 2025లోనూ అదే పరిస్థితి ఉండొచ్చంటున్నారు సీనియర్లు. అందుకే ఇండియా టూర్ క్యాన్సిల్ చేసుకున్న.

సాయిస్వత్విక్ సముద్రాల, న్యూయార్క్

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

శాలిగౌరారం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): శాలిగౌరారంలోని 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు వంగమర్తిలోని 33/12 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ శ్రీధర్ తెలిపారు. వంగమర్తి సబ్‌స్టేషన్ పరిధిలోని వంగమర్తి, మాదారం, చిత్తలూరు, ఇటుకులపహాడ్ గ్రామాల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతున్నందున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని శ్రీధర్ కోరారు.

పారిశుధ్యం మెరుగుపరచాలి

మునుగోడు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించి పారిశుధ్యం మెరుగుపరచాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కట్ట లింగస్వామి, సీఐటీయూ మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు కోరారు. ఆ మేరకు మునుగోడు ఎంపీడీవో విజయ్‌భాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. వారి వెంట నరేష్, శివయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

పర్మిట్ రూముల్లో ఇష్టారాజ్యం

- రెండు మూడు రోజుల నాటి పదార్థాలు వేడి చేసి విక్రయం
- అధిక రేటుకు విక్రయాలు
- మందుబాబులను దోచుకుంటున్న నిర్వాహకులు



నల్లగొండ పట్టణంలోని ఓ పర్మిట్‌రూమ్

రామగిరి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): పొద్దస్తమానం కష్టపడిన వారు కాసేపు అలసటను మరిచిపోయేందుకు మద్యం తాగుతుంటారు. ఇలాంటి వారు రోడ్లపై తాగకుండా వైన్స్ పక్కనే తాగి జాగ్రత్తగా ఇంటికి వెళ్లేందుకు, మందుబాబుల సౌకర్యార్థం ప్రభుత్వం ఆయా వైన్స్‌ల పక్కకే పర్మిట్ రూములు నిర్వహించుకునేందుకు అనుమతిని ఇచ్చింది. అయితే ఆ పర్మిట్ రూములలో నిబంధనలు పాటించాలనే ఆదేశాలు కూడా ఉన్నాయి. సాయంత్రం 5 నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే నిర్వహించాల్సి ఉంది. అంతేకాక బాలకార్మికులను పనిలో పెట్టుకోరాదు, మద్యంలో కలుపుకునేందుకు కూలింగ్ వాటర్ ఇవ్వాలి, పరిశుభ్రత ఖచ్చితంగా పాటించాలి. ఏవైనా తినుబండారాలు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి. కానీ ఇలాంటి నిబంధనలు ఎక్కడా కూడా పాటించడం లేదు.

పాచిపోయిన పదార్థాలను వేడి చేస్తూ

పర్మిట్ రూములల్లో చికెన్, మటన్ వంటి నాన్‌వెజ్ పదార్థాలు విక్రయించేందుకు అనుమతులు లేకున్నా కొంతమంది నిర్వాహకులు మాత్రం యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. వండిన రోజు విక్రయం కానీ నాన్‌వెజ్ పదార్థాలకు కొన్ని గుమగుమల వాసన, రుచిని తలపించే కెమికల్స్‌ను ఉపయోగించి ఫ్రిజ్‌లో నిల్వ చేస్తూ మరుసటి రోజూ వేడి చేసి విక్రయిస్తున్నారు.

ఇకపోతే వాటర్ బాటిల్‌ను ఎమ్మార్పీ ధర కంటే అధికంగా విక్రయించరాదనే సుప్రీం కోర్టు తీర్పు ఉన్నా ఇక్కడ మాత్రం ఒక్కో బాటిల్‌కు రూ.10 అదనంగా అంటే ఒక్క బాటిల్‌కు రూ.30, రూ.2 ఉండే గ్లాస్‌కు రూ.5 చొప్పున విక్రయించడమే కాకుండా వందల రూపాయల్లో నాన్‌వెజ్ పదార్థాలను మందుబాబులకు అంటగడుతూ వారిని నిండా దోచుకుంటున్నారు. ఇదిలా ఉండగా ఇక్కడ పదార్థాలు ఎలా ఉన్నా సరే ఇక్కడే కొనుగోలు చేయాలి. బయటి పదార్థాలకు ఇక్కడ అనుమతి లేదంటూ అపరిశుభ్రతను, పాచిపోయిన పదార్థాలను కొనుగోలుకు ఇష్టపడని మందుబాబులపై కొంతమంది నిర్వాహకులు దౌర్జన్యాలు కూడా చేస్తున్నట్లు సమాచారం.

పట్టించుకోని ఎక్సైజ్, ఆహార కల్తీ నిరోధక శాఖ అధికారులు

జిల్లాలో ఉన్న 135 వైన్స్‌లకు గాను, వైన్ షాపుకు ఒక్కటి చొప్పున 135 పర్మిట్ రూములు అధికారికంగా ఉన్నాయి. ఇక అనధికారికంగా మరో 1000వరకు ఉన్నట్లు సమాచారం.అయితే అధికారికంగా ఉన్న 135 పర్మిట్ రూముల్లో ఆహార పదార్థాల విక్రయాలపై, పరిశుభ్రత, నిర్వహణ వంటి వాటిని పర్యవేక్షించాల్సిన ఎక్సైజ్, ఆహార కల్తీ నిరోధక శాఖల అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారన్న ఆరోపణలు బహిరంగంగా వెల్లువెత్తుతున్నాయి. మామూళ్లు అందడం మూలంగానే ఏనాడు కూడా పర్మిట్‌రూములపై దృష్టి సారించడం లేదని పలువురు మందుబాబులు ఆరోపిస్తున్నారు. అధికారుల భయం లేకపోవడం వల్ల పర్మిట్‌రూమ్ నిర్వాహకులు ఆడిందే ఆట.. పాడిందే పాటగా... ఇష్టారాజ్యంగా చేస్తున్నారు. దీంతో మందుబాబులు కల్తీ ఆహార పదార్థాలు తిని అనారోగ్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తే కొంతలో కొంతైనా మార్పు వస్తుందని పలువురు మందుబాబులు కోరుతున్నారు.

ఆహార పదార్థాల కల్తీపై దాడులు చేస్తాం

పర్మిట్ రూములపై ఆకస్మిక దాడులు నిర్వహిస్తూ ఆహార పదార్థాల కల్తీలను అరికడతాం. యాదాద్రి భువనగిరి జిల్లాతో పాటు నల్లగొండ జిల్లాకు అదనపు బాధ్యతలు ఇచ్చారు. అంతేకాక టాస్క్‌ఫోర్స్ అదనపు బాధ్యతలు ఉండటం వల్ల పర్మిట్ రూముల నిర్వహణపై దాడులకు సమయం కేటాయించలేని పరిస్థితి ఏర్పడుతుంది. అయినా ఈ మధ్య కాలంలోనే ఎక్సైజ్ అధికారులతో కలిసి దాడులు చేసి కల్తీని అరికడతా.

- స్వాతి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్

నిబంధనలు పాటించని నిర్వాహకులపై కేసులు



పర్మిట్ రూముల నిర్వాహకులందరూ నిబంధనల ప్రకారమే నడుచుకోవాలి. అలా పాటించని వారిపై కేసులు నమోదు చేస్తాం. ఇకపోతే ధరలు కూడా ఎమ్మార్పీకే విక్రయించాలి. పరిశుభ్రత నిర్వహణపై తమ సిబ్బందితో తనిఖీలు చేపడుతాం.

- ప్రసాద్, ఎక్సైజ్ సీఐ

పరిశుభ్రత నిల్...

నల్లగొండ జిల్లా కేంద్రంలోని కొన్ని పర్మిట్ రూముల్లో పూర్తిగా పారిశుధ్యం లోపించింది. ప్రతీరోజు పర్మిట్‌రూములను బ్లీచింగ్ లేదా డెట్టాల్ వంటి వాటితో శుభ్రపరచాల్సి ఉంది. కాని ఆయా నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. శుభ్రం చేయకపోవడం వల్ల పర్మిట్ రూమ్‌లో ఉన్న నాప బండలపై మరకలు ఏర్పడి ఈగలు ముసురుకుంటున్నాయి. అంతేకాకుండా మూత్రశాలలు అయితే ఏనాడూ శుభ్రం చేసిన దాఖలాలు లేవు. పర్మిట్ రూములలోకి వెళ్లగానే దుర్వాసన వస్తున్నా తప్పని పరిస్థితిలో కొందరు ముక్కు మూసుకొని మందును తాగాల్సిన పరిస్థితి నెలకొంది.

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు కృషి చేయాలి



చీమ, ఉడుత కథలు పుస్తకావిష్కరణ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

నకిరేకల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో నాగయ్య అన్నారు. మండలంలోని తాటికల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం చీమ, ఉడుత కథలు పుస్తకావిష్కరణ సమావేశంలో ఆయన మాట్లాడారు. 6వ తరగతి స్థాయి విద్యార్థులు చీమ, ఉడుత అనే రెండు పాత్రలతో విభిన్న కోణాల్లో 20 కథలు రాయడం అభినందనీయమన్నారు. కథలు రాసిన విద్యార్థులను పుస్తక సంపాదకుడు సాగర్ల సత్తయ్యను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పండుగ తిరుమలయ్య, మోసంగి హరీష్, చంద్ర, మార్త రాములు, నర్ర వెంకట్‌రెడ్డి, కోటయ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలను అరికట్టాలి

● సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

మర్రిగూడ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మునుగోడు నియోజకవర్గంలో పత్తి సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో జరిగే అవకతవకలను అరికట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. మర్రిగూడలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పత్తి మిల్లుల యజమానులు దళారులకు ప్రాధాన్యమిస్తున్నారని ఆరోపించారు. దీంతో రైతుల తీసుకువచ్చిన పత్తిని కొనుగోలు చేయడంలో జాప్యం చేస్తున్నారని అన్నారు. రైతులు పండించిన పత్తి పంటను వెంటనే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు బండ శ్రీశైలం, ఎండీ యాసిన్, మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సైదులు, రామలింగాచారి, అంజయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపయుక్తంగా ల్యాబ్ పరికరాలు

చిట్యాల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): దివీస్ కంపెనీ ఇస్తు న్న సైన్స్ ల్యాబ్ పరికరాలు ప్రాక్టికల్స్ చేసేటప్పుడు విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటాయని ఎంఈవో సైదానాయక్ అన్నా రు. సోమవారం దివీస్ కంపెనీవారు మం డలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు రూ.17.76 లక్షల విలువైన సైన్స్ ల్యాబ్ పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థానాలకు ఎదగాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం మాధవి, శ్రీనయాచారి, వెంకట్‌రెడ్డి, లుఖేందర్‌రెడ్డి, ఖైసర్ సబీహ, బిక్షం రెడ్డి, దీవీస్ ప్రతినిధులు సాయికృష్ణ, గోపి పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

చిట్యాల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ నాయకుడు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం మెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండున్నరేళ్ల నుంచి ఆశావర్కర్లకు రావాల్సిన బకాయిలు చెల్లించలేదన్నారు. ఆశాలకు నెలకు రూ. 18వేల వేతనం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆశాలు జయమ్మ, పోశబోయిన సైదమ్మ, పుష్పలత, భాగ్యమ్మ, లక్ష్మి, రేణుక పాల్గొన్నారు.

తెలంగాణ ప్రదాత సోనియాగాంధీ



సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా చిట్యాలలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

చిట్యాల, నార్కట్‌పల్లి, కనగల్, నకిరేకల్, మర్రిగూడ, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): యూపీఏ మాజీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ తెలంగాణ ప్రదాత అని పలువురు కాంగ్రెస్ నాయకులు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సోనియాగాంధీ జన్మదిన వేడుకలను నార్కట్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ ని తెలంగాణ తల్లిగా గుర్తించాలన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

● చిట్యాలలో నిర్వహించిన కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నాయకులు పోకల దేవదాస్, జడల చినమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

● నార్కట్‌పల్లి బస్టాండ్ సెంటర్‌లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య, నాయకులు దూదిమెట్ల సత్తయ్య, పాశం శ్రీనివాస్‌రెడ్డి, సట్టు సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, జెరిపోతుల భరత్, యాదయ్య, నర్సింహ, సమద్, బిక్షపతి, సత్యం, శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

● కనగల్‌లో మాజీ జడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కనగల్‌కు జూనియర్ కాలేజీ, పొనుగోడు చెరువుకు లిఫ్టుకు నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, అందుకు కృషి చేసిన మంత్రి వెంకట్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మందడి రాంచంద్రారెడ్డి, నర్సింగ్ కృష్ణయ్యగౌడ్, గోలి జగాల్‌రెడ్డి, హఫీజుద్దీన్, దశరథ, కొంపెల్లి శంకర్, శ్రవణ్ పాల్గొన్నారు.

● నకిరేకల్‌లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దైద రవీందర్ ఆధ్వర్యంలో సోని యాగాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మండలంలోని తాటికల్ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి వృద్ధులకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, యూసుఫ్, చనగాని రాజశేఖర్, సతీష్, మహేష్, వంటెపాక నక్షత్, సైదులు, సురేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

● మర్రిగూడలో నిర్వహించిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అనిల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మేతరి యాదయ్య, పార్టీ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎన్నమనేని రవీందర్‌రావు, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, నీలిమాచంద్రశేఖర్, జగాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహ, శంకర్, దేవదాసు, అజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

శాలిగౌరారంలో రెండు వర్గాలుగా...

శాలిగౌరారం: మండలంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలను పార్టీ మండల అధ్యక్షుడు సమరంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు. సమరంరెడ్డి ఆధ్వర్యంలో మొదట కేక్ కట్ చేసి, ఆస్పత్రిలో రోగులకు, పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే మందుల సామేల్, ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న వర్గ విభేదాల ను పరిష్కరించకుంటే తారాస్థాయికి చేరే అవకాశం ఉంటుందని కాంగ్రెస్ కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు.

క్రమబద్ధీకరణ హామీని అమలుచేయాలి



నార్కట్‌పల్లి : దీక్షకు మద్దతు తెలిపి దీక్షలో కూర్చున్న టీఎస్‌యూటీఎఫ్ బాధ్యులు

నార్కట్‌పల్లి, మర్రిగూడ, శాలిగౌరారం, మునుగోడు, కట్టంగూరు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, క్రమబద్ధీకరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చి మాట నిలబెట్టుకోవాలని తెలంగాణ సమగ్ర శిక్ష అభియాన్ (టీఎస్ఎస్ఏ) కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష సోమవారం మూడో రోజుకు చేరుకుంది. తమ సమస్యలను పరిష్కరించాలని జిల్లాలోని పలు మండల కేంద్రాల్లోని ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాల ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సమగ్ర శిక్ష కింద పనిచేస్తున్న ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని, అప్పటి వరకు పే స్కేల్ వర్తింపజేయాలని, ప్రతీ ఉ ద్యోగికి రూ.10లక్షల చొప్పున జీవితబీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనిచో ఈ నెల 10వ తేదీన నిరవధిక సమ్మె చేపడుతామని వారు హెచ్చరించారు. దీక్షకు పలు ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలిపాయి.

● నార్కట్‌పల్లి మండలకేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఉద్యోగులు దీక్ష నిర్వహించారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంఈవో నర్సింహకు వినతి పత్రం అందజేశారు. దీక్షకు పీఆర్టీయూ, టీఎస్‌యూటీఎఫ్ బాధ్యులు నర్రా శేఖర్‌రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, నరేష్ మద్దతు తెలిపారు. దీక్షలో ఎస్ఎస్ఏ సంఘం మండల అధ్యక్షుడు దండు శంకర్, కార్యదర్శి బాజ మురళి, సభ్యులు నర్సింహ, కృష్ణ, నాగమణి, ఆస్మాబేగం, పద్మ, పుణ్యవతి పాల్గొన్నారు.

● మర్రిగూడ ఎమ్మార్వో భవనం ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన చేపట్టారు. కార్యక్రమంలో రమావత్ బిచ్యా, చంద్రయ్య, ఉద్యోగులు పాల్గొన్నారు.

● శాలిగౌరారంలో నిర్వహించిన దీక్షలో సంఘం నాయకులు వేముల నాగయ్య, సీహెచ్ బిక్షమయ్య, ఉయ్యాల లింగయ్య, సుజాత, బండారు పరమేష్, కొండ గీత, రేణుక, నాగమణి, లలిత, లక్ష్మి, నర్మద, శోభ తదితరులు పాల్గొన్నారు.

● మునుగోడులో టీపీఆర్టీయూ, టీపీటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్‌పాషా, నటరాజు, వెంకట్‌రెడ్డిలతో పాటు పలువురు శిబిరాన్ని సందర్శించి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. కార్యక్రమంలో టీఎస్ఎస్ఏ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు, నాయకులు సావిత్రి, ఐతరాజు రేణుక, వసంత, జీ. స్వాతి, ధనమ్మ, రమణ, గీత, అలివేలు, కమలమ్మ, సుజాత, నాగమణి, మంగమ్మ, భారతి, దివ్య, చంద్రమౌళి, ఇందిర, సైదులు, సతీష్ పాల్గొన్నారు.

● కట్టంగూరులోని ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్‌వో నీలాంబరి, ఉద్యోగులు ఐతగోని సైదులు, కానుగు విజయ, సుధా, మంగ, రాధమ్మ, లక్ష్మయ్య, వసంత, ఉమశ్రీ, శైలజ, రామలింగం, అంజయ్య, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచుల అరెస్ట్

కనగల్, మర్రిగూడ, కట్టంగూరు, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బీఆర్ఎస్ మాజీ సర్పంచులను పోలీసులు అరెస్ట్ చేశారు. పెండింగ్ బిల్లులను మంజూరు చేయకుండా మాజీ సర్పంచులను ప్రభుత్వం ఇబ్బందులు గురిచేస్తుందని వారు ఆరోపించారు. జిల్లాకు చెందిన పలువురు మాజీ సర్పంచులు సోమవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని వెళ్తున్న బీఆర్ఎస్ మాజీ సర్పంచులు పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీస్‌స్టేషన్‌కు తరలించి సాయంత్రం సొంత పూచీకత్తుతో విడుదల చేశారు.

● కనగల్ పోలీసులు హైదరాబాద్ వెళ్తున్న మాజీ సర్పంచులను మార్గమధ్యలో అడ్డుకుని అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో ఐతగోని యాదయ్యగౌడ్, కదారి కృష్ణయ్య, కారింగు జానయ్య, పగిళ్ల యాదగిరి, హేమనాయక్, చింతల యాదగిరి, సతీష్, లింగయ్య, రామలచ్చయ్య శ్రీను ఉన్నారు.

● మర్రిగూడలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచులను మర్రిగూడ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య మాట్లాడుతూ గతంలో మేము చేపట్టిన అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని అన్నారు. అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న తమను అరెస్టు చేయడం బాధాకరమన్నారు.

● కట్టంగూరులో అరెస్ట్ అయినవారిలో మాజీ సర్పంచులు వడ్డే సైదిరెడ్డి, పనస సైదులు, యాదగిరి, మనోహర్‌ను అరెస్ట్ చేశారు.

పార్టీని బలోపేతం చేయాలి

కట్టంగూరు, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పబ్బు వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని చెర్వుఅన్నారం గ్రామంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రానున్న రోజుల్లో బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకువచ్చేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. అనంతరం 213, 214 బూత్ కమిటీ అధ్యక్షులుగా కక్కిరేణి సత్యనారాయణ, భూపతి సురేష్‌తో పాటు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గున్నాల నాగరాజు, నీలం నాగరాజు, పులకరం శంకర్, సట్టు శివ, దోమల ధ్రువీన్, సాయిప్రకాష్‌రెడ్డి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

కోలుకుంటున్న ఏఎస్ఐ

చిట్యాల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): చోరీ చేసిన అంబులెన్స్ వాహనాన్ని ఆపడానికి ప్రయత్నించి ఈ నెల 7వ తేదీన రోడ్డు ప్రమాదంలో గాయపడిన చిట్యాల ఏఎస్ఐ జానారెడ్డి ఆసుపత్రిలో క్రమంగా కోలుకుంటున్నారు. అదేరోజు హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో ఐసీయూలో చేర్చారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆయన వేగంగా కోలుకుంటున్నారని పోలీసులు తెలిపారు.

ప్రజల్లో భక్తిభావం వెల్లివిరియాలి



కనగల్: అయ్యప్ప పడిపూజలో పాల్గొన్న భక్తులు

నార్కట్‌పల్లి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ప్రజల్లో భక్తిభావం వెల్లివిరియాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టులో శనివారం రాత్రి పార్వతీ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గురుస్వామి గడుసు శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పదునెట్టాంబడి ఉత్సవానికి ఆయన హాజరై మాట్లాడా రు. యాంత్రిక జీవితం గడుపుతున్న ప్రతీ ఒక్కరిలో ప్రశాంతత, సాధు జీవితం అవసరమని, అవి కేవలం భక్తిభావంతోనే సాధ్యమన్నారు. మాలధారణ అనేది క్రమశిక్షణ గల జీవితాన్ని నేర్పడంతో పాటు ప్రజల్లో భక్తిభావం, అందరూ సమానమనే తత్వాన్ని నింపుతుందన్నారు. ఈ సందర్భంగా స్వాములు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ ఉత్సవంలో గ్రామస్థులు మేకల రాజిరెడ్డి, మల్ల బాలకృష్ణ, రేగట్టె నర్సింహారెడ్డి, నవీన్‌రెడ్డి, నేతకాని కృష్ణయ్య, వారాల ర మేష్, కమ్మంపాటి వెంకటయ్య, ప్రభాకర్‌రెడ్డి, గురుస్వాములు రాజశేఖర్‌రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కనగల్: మండలంలోని జీఎడవల్లి గ్రామంలోని కట్టమైసమ్మ ఆలయంలో సోమవారం అయ్యప్ప పడిపూజను కట్టమైసమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. గురుస్వామి సుబ్రహ్మణ్యశర్మ మంత్రోచ్చారణల నడుమ ఘనంగా నిర్వహించారు. మాలధారణ స్వాములతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. స్వామిశరణం ఘోషతో పరిసరాలు మార్మోగాయి, గ్రామంలో ఆధ్యాత్మిక చింతన అలుముకుంది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కార్యక్రమంలో నాయకులు కర్నాటి సతీష్, వెంకటాచారి, చక్రధర్, భూపతి, పులకరం వెంకటేష్ పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

గుర్రంపోడు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): అర్హులైన రైతులందరికీ ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని అఖిల భారత విప్లవ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల నర్సింహ డిమాండ్ చేశారు. రైతుసంఘం ఆధ్వర్యంలో సో మవారం గుర్రంపోడులో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ 2023 డిసెంబరు 7వ తేదీలోపు బ్యాంకులో రుణం తీసుకున్న రైతులందరికీ మాఫీ వర్తింపజేయాలని, రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాలుగు విడతలుగా రుణమాఫీ చేశామని ప్రభుత్వం చెబుతున్నా గ్రామాల్లో సగం మంది రైతులకు రుణమాఫీ కాలేదని విమర్శించారు. గతంలో ముఖ్యమంత్రి, మంత్రులు రూ.2లక్షలపైన అప్పు ఉన్న రైతులు బ్యాంకుల్లో జమ చేస్తే రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించారని అన్నారు. కానీ ప్రస్తుతం దాని గురించి మాట్లాడడం లేదని విమర్శించారు. రైతులందరికీ రూ.2లక్షలు రుణమాఫీ వర్తించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో డీటీ ఫరీరుద్దీన్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆందోళన కార్యక్రమంలో సీపీఎం నాయకులు వనమాల కామేశ్వర్, బైరి సత్తయ్య, నల్లపు మార్కండేయ, నడ్డి మారయ్య, సత్తయ్య, నీలకంఠం శివయ్య, రేపాక లక్ష్మయ్య, హరికృష్ణ, జాల యాదయ్య, గుండెబోయిన మల్లయ్య, లాలయ్య, పాల్గొన్నారు.

కలెక్టరమ్మా... పింఛన్ ఇప్పించండమ్మా

● కలెక్టర్‌కు దివ్యాంగుడి వినతి



పింఛన్ కోసం కలెక్టర్‌కు మొర పెట్టుకుంటున్న జానయ్య

కనగల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): కలెక్టరమ్మా... పింఛన్ ఇప్పించండమ్మా... అని ఓ దివ్యాంగుడు కలెక్టర్ ఇలా త్రిపాఠిని వేడుకున్నాడు. కనగల్‌లో ప్రభుత్వ జూనియర్ కాలేజీ భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేసేందుకు కలెక్టర్ సోమవారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని బచ్చన్నగూడెం గ్రామానికి చెందిన దివ్యాంగుడైన గుండెబోయిన జానయ్య ఆమెను కలిసి పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశాడు. నాలుగేళ్ల క్రితం జానయ్యకు ఓ రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయాడు. పింఛన్ కోసం పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగినా పింఛన్ మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జానయ్య వినతిపత్రం తీసుకున్న కలెక్టర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి జానయ్య దరఖాస్తును పరిశీలించాలని ఆదేశించారు.


సారా బట్టీలపై దాడులు

మర్రిగూడ, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో నాటుసారాను తయారు చేస్తున్న బట్టీలపై నాంపల్లి ఎక్సైజ్ సర్కిల్ ఆధ్వర్యంలో సోమవారం దాడులు నిర్వహించారు. మండలంలోని దేవులతండా, రాగ్యాతండా, రంగంతండా, బోజ్యా తండా, బీమ్లా తండాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ నల్లగొండ డీటీఎఫ్ నల్లగొండ, షీటీం చండూరు ఆధ్వర్యంలో బట్టీలపై దాడులు నిర్వహించారు. 150 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు నాంపల్లి ఎక్సైజ్ సీఐ సైదులు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ సైదులు మాట్లాడుతూ మర్రిగూడ మండలంలో అక్రమంగా నాటుసారా తయారు చేయడానికి బట్టీలు పెడుతున్నారని సమాచారంతో దాడులు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

ఆంధ్రజ్యోతి

***

ANDHRAJYOTHY



నల్లగొండ

5

మంగళవారం 10 డిసెంబరు 2024

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 78

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.122	198	220
సూర్యాపేట	రూ.125	180	210
నల్లగొండ	రూ.122	180	200

ఉష్ణోగ్రత గరిష్ఠం 29.5 । కనిష్ఠం 21.4

● బిల్లులు చెల్లించాలి



పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బీఆర్‌ఎస్‌కు చెందిన మాజీ సర్పంచ్‌లను పోలీసులు జిల్లా వ్యాప్తంగా అరెస్ట్ చేశారు. ఉదయం నుంచి వారిని పోలీస్‌స్టేషన్‌లోనే ఉంచి సొంతపూచీకత్తుపై సాయంత్రం విడుదలచేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మాజీ సర్పంచ్‌లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

8

● మాట నిలబెట్టుకోవాలి



సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారానికి మూడో రోజుకు చేరుకున్నాయి. ఎన్నికల సమయంలో తమను రెగ్యులర్ చేస్తామని కాంగ్రెస్ మాట ఇచ్చిందని, దీన్ని సీఎం రేవంత్‌రెడ్డి నిలబెట్టుకోవాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. వీరి నిరసనకు పలు ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలిపాయి.

8

అమ్మోరికా



అగ్ర దేశంలో అయోమయం

ఆందోళనలో తల్లిదండ్రులు

అగ్రదేశంలో అగ్రస్థానంలో ఉన్నది భారతీయులే. తాజాగా అక్కడ జరిగిన ఎన్నికల్లోనూ భారతీయులు గెలిచిన స్థానాలున్నాయి. అయితే అక్కడ అధికారం మారితే ఇక్కడ అలజడులు మొదలవుతాయి. పెరుగుతున్న వలసలు అమెరికన్లను కలవరపెడుతుండగా, అధ్యక్ష పీఠం కోసం ఆ దేశంలో జరిగిన ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు, రూపొందించిన మ్యానిఫెస్టో యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేసింది. వచ్చిన ఓట్ల సంగతి పక్కన పెడితే ఇచ్చిన హామీలన్నీ అమలయ్యేనా? అమల్లోకి వస్తే జరిగేదేమిటి? ఒరిగేదెంత అనే సందేహాలను ప్రవాసాంధ్రులు వెలిబుచ్చుతున్నారు.

– (ఆంధ్రజ్యోతి,మిర్యాలగూడ టౌన్)

అక్రమ వలసదారులను బహిష్కరిస్తే అమెరికాలో వ్యవసాయంతో పాటు మరికొన్ని రంగాలు కుదేలవుతాయన్న సందేహాలను ఎన్నారైలు వెలిబుచ్చుతున్నారు. ఇదే జరిగితే ధరలు పెరిగి సామాన్య ప్రజలు ఇబ్బంది పడతారంటున్నారు. ఇదిలా ఉండగా, ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన డోనాల్డ్ ట్రంప్ 2025 జనవరి 20న అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. అయితే ట్రంప్ అధికారం చెపట్టిన వెంటనే ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో? ఏ ఫైల్‌పై సంతకం పెడతారో తెలియని పరిస్థితి ఉందని ఎన్నారైలు చెబుతున్నారు.

బ్యాక్ టు అమెరికా?

అంతర్జాతీయ విద్యార్థులకు అమెరికా విశ్వవిద్యాలయాలు, కళాశాలలు ప్రయాణ సలహాలిస్తున్నాయా అంటే ఔననే సమాధానమిస్తున్నారు అక్కడి విద్యార్థులు. రీఎంట్రీ వీసా ఉండి అమెరికా వెలుపల ఉన్న విద్యార్థులందరూ 2025 జనవరి 20వ తేదీలోగా తిరిగి రావాలని కోరుతున్నట్టు చెబుతున్నారు. డోనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేయనున్న సమయానికి ఇక్కడే ఉంటే బెటరంటున్నారు. ఉన్నత చదువు కోసం అగ్రదేశానికి వెళ్లిన విద్యార్థులకు ఆయా కళాశాలల యాజమాన్యాలు జాగ్రత్తలు చెబుతుండగా, ఉద్యోగ, వ్యాపార వీసాలున్న ఇతర దేశస్థులను ఆయా సంస్థల ప్రతినిధులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నట్టు సమాచారం. విశ్వవిద్యాలయాలతో పాటు బహుళజాతి కంపెనీలు వారి ఉద్యోగులకు 'బ్యాక్ టు అమెరికా' అంటూ మెయిల్స్ పంపుతున్నట్టు తెలిసింది.

జిల్లా కేంద్రానికి చెందిన పావని ఎంఎస్ విద్య కోసం అమెరికాకు వెళ్లింది. రెండేళ్ల కోర్సులో తొలి ఏడాది చదువు పూర్తి (డిసెంబరు 15 నాటికి) చేసుకున్న పావని ఈ నెల 18న ఇండియాకు వచ్చింది. ఈ ఏడాది జనవరి 30న తిరిగి వెళ్లేందుకు మూడు నెలల క్రితమే విమాన టికెట్ బుక్ చేసుకుంది. అయితే జనవరి 10లోగా తిరిగి వచ్చేయాలని ఆమెకు కళాశాల నుంచి మెసేజ్ వచ్చింది. మిర్యాలగూడ పట్టణానికి చెందిన కిరణ్‌కు అమెరికాలో విద్యనభ్యసిస్తుండగా, శీతాకాల సీజన్‌లో ఇక్కడే ఉండాలంటూ అక్కడి కళాశాల ముందస్తు సూచన చేసింది. ఎంఎస్ చివరి సెమిస్టర్‌కు ప్రిపేరవుతున్న కిరణ్ ఇపుడు తప్ప ఇండియా రావడానికి కుదరదు. ఎందుకంటే ఎంఎస్ పూర్తయి జాబ్ రాకముందే ఇండియా వస్తే తిరిగి వెళ్లడానికి కుదరదు. జాబ్ వచ్చాక వెళ్దామనుకుంటే అంత ఈజీగా ఉద్యోగం వచ్చే పరిస్థితి అక్కడ లేదు. ఇలా మన దేశ విద్యార్థులతో పాటు అంతర్జాతీయ విద్యార్థులందరి గుండెల్లో జనవరి మాసం గుబులు పుట్టిస్తోంది. ఎందుకంటే 2025 జనవరి 20న శ్వేతసౌధంలో అమెరికా నూతన ప్రభుత్వం కొలువుదీరనుంది. ఇన్‌స్టా, ఫేస్‌బుక్, ట్విట్టర్ ఇలా అన్ని మాధ్యమాల్లో హాట్ టాపిక్‌గా మారిన అమెరికా నూతన అధ్యక్షుడు ట్రంప్, అధికార పగ్గాలు తీసుకున్నాక ఏం జరుగుతుందో? ఆయన పెట్టే నిబంధనలేంటో? అనే చర్చ విశ్వవ్యాప్తంగా నడుస్తోంది.

ఆందోళనకు గురవుతున్న విద్యార్థులు

విదేశీ విద్యార్థుల ద్వారా అగ్రదేశానికి గణనీయమైన ఆదాయం సమకూరుతున్నా అక్రమ వలసలను అరికట్టలేని అక్కడి ప్రభుత్వం విద్యార్థులపై దృష్టి సారించింది. నూతన విధానాలేవీ అమలు కాకపోయినా ప్రస్తుత పరిస్థితులతో అక్కడ అభ్యసిస్తున్న విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. సెమిస్టర్ చదువు ముగించుకుని శీతాకాల విరామ సమయంలో స్వదేశాలకు వచ్చిన విద్యార్థులు వెనువెంటనే అమెరికాకు వెళ్లాలంటే వ్యయ ప్రయాసలకు గురికావాల్సి ఉంటుంది. స్ప్రింగ్ అకాడమిక్ సీజన్‌ను అనుసరించి ఇప్పటికే వందలాది మంది విద్యార్థులు ఇండియా సహా స్వదేశాలకు వచ్చేందుకు విమాన టికెట్లను బుక్ చేసుకున్నారు. రాను పోను టికెట్లు కొనుగోలు చేసుకున్న విద్యార్థులు కళాశాలల ప్రయాణ సలహాలతో రీషెడ్యూల్ చేసుకోవాలంటే ఖర్చు భారం అవుతోందని వాపోతున్నారు.

ఇమిగ్రేషన్ పాలసీ కఠినతరం కానుందా?

ట్రంప్ బాధ్యతలు చేపట్టాక ఇమిగ్రేషన్ పాలసీ, ప్రాసెస్ విధానం కచ్చితంగా కఠినతరమవుతుందనే వార్తలు ప్రపంచమంతా చక్కర్లు కొడుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచిన అంశాలు ఆశ్చర్యపరిచేలా ఉన్నాయంటున్నారు. ఇక గతంలో ట్రంప్ పాలనలో ఇమిగ్రేషన్ చీఫ్‌గా (డిప్యూటీ చీఫ్ ఆఫ్ పాలసీ) బాధ్యతలు నిర్వర్తించిన ఉన్నతాధికారి స్టిఫెన్ మిల్లర్‌ను తిరిగి నియమించినట్టు ఎస్‌ఎస్‌ఏ అప్డేట్స్ పేజీ పేర్కొంది. అమెరికా

– మిగతా 7వ పేజీలో

మూడు నెలల కిందటే టికెట్ బుక్ చేసుకున్నా



శీతాకాల సెలవుల్లో ఇండియా వద్దామని మూడు నెలల కిందటే టికెట్ బుక్ చేసుకున్నా. డిసెంబరు మూడో వారంలో ఇండియాకొచ్చి జనవరి నెలాఖరులో రిటర్న్ అవ్వాలనుకున్నా. ప్రస్తుతానికి మా యూనివర్సిటీ నుంచి ఎలాంటి సూచన అందలేదు కానీ, అక్కడ చదివే నా మిత్రులు వారి కళాశాలల నుంచి ప్రయాణ సూచనలు అందుకున్నారు. ఇండియా రావాలా? వద్దా అనే అయోమయంలో ఉన్నా. ఈ విషయంలో ఎవరూ స్పష్టత ఇవ్వడం లేదు.

– గాయత్రీ సృజన, ఎంఎస్ విద్యార్థిని, అల్బనీ యూనివర్సిటీ

ప్రాణాలు తీస్తున్న నిర్లక్ష్యం



బస్సు ప్రమాదంతో జాతీయ రహదారిపై నిలిచిన ట్రాఫిక్

జాతీయ రహదారిపై విచ్చలవిడిగా వాహనాల నిలిపివేత

నిత్యం రద్దీగా ఉండే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై విచ్చలవిడిగా వాహనాలు నిలిపివేస్తుండటంతో పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాల్లో విలువైన ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. తాజాగా, చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం వద్ద సోమవారం ఆగి ఉన్న లారీని ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ మృతి చెందడంతో పాటు ఐదుగురు ప్రయాణికులు తీవ్రంగా, మరో ఐదుగురు స్వల్పంగా గాయపడ్డారు.

– (ఆంధ్రజ్యోతి,చౌటుప్పల్)


6



ఆర్టీసీ ఉత్తమ డ్రైవర్ సలీం (ఫైల్)

డ్రైవర్ సలీం.. సమయపాలనకు పేరు

- డ్యూటీ అంటే ప్రాణం
- స్టీరింగ్‌పైనే ప్రాణాలు వదిలిన ఆర్టీసీ డ్రైవర్ సలీం పాషా



ఆధునిక దేవాలయానికి 69 వసంతాలు

స్వదేశీ పరిజ్ఞానానికి నిదర్శనం నాగార్జునసాగరం

7

● ఏడాది పాలన ఇలా..



స్వరాష్ట్రంలో తొలిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తయింది. ప్రజాపాలన పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి తొలి ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విజయోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఏడాది పాలనపై అధికార, ప్రతిపక్షాలు ఏమంటున్నాయంటే...

పూర్తి వివరాలు 6, 7లో..

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరిస్తా

టీఎస్‌సీపీఎస్ ఈయూ ఎమ్మెల్సీ అభ్యర్థి వెంకటస్వామి

నల్లగొండటౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): సీపీఎస్ రద్దుతో పాటు ఉపాధ్యాయుల, లెక్చరర్ల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా పెద్దల సభలో తన వాణిని వినిపిస్తానని టీఎస్‌సీపీఎస్‌ఈయూ ఎమ్మెల్సీ అభ్యర్థి విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ కొలిపాక వెంకటస్వామి తెలిపారు. ఎన్నికల సన్నాహాల్లో భాగంగా సోమవారం ఆయన సీపీఎస్ జిల్లా నేతలతో సమావేశమై ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు ఏకుల యాకోబు, సీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందుగుల విజయ్, జిల్లా కోశాధికారి కానుగుల నందకుమార్, అధికారులు సురేందర్‌సింగ్ ఠాగూర్, కొండకింది శ్రీనివాస్‌రెడ్డి, పంకజ్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు జీవన్‌కుమార్‌తో పాటు ఉపాధ్యాయులు, లెక్చరర్లు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలి

కలెక్టర్ ఇలాత్రిపాఠి

నల్లగొండ టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఇలాత్రిపాఠి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు.ప్రజాపాలన సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లకోసం ప్రజలు దరఖాస్తు చేసుకున్నారన్నారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో 3,60,205 దరఖాస్తులు, పట్టణ ప్రాంతంలో 71,626, మొత్తం 4,31,831 దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్ ద్వారా సర్వే నిర్వహించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి, వార్డు అధికారులు లేనిచోట నియమించిన అధికారులు దరఖాస్తులను పరిశీలించాలన్నారు. జిల్లాలోని 844 గ్రామపంచాయతీల పరిధిలో పంచాయతీ కార్యదర్శులు, వార్డు ఆఫీసర్లు ఈ కార్యక్రమాన్ని నెలాఖరులోగా పూర్తిచేయాలన్నారు. ఇందిరమ్మ కమిటీలు సైతం పంచాయతీ కార్యదర్శులతో కలిసి సర్వేను పరిశీలించవచ్చన్నారు. దరఖాస్తుదారుల ప్రస్తుత నివాస గృహం, ఇతర వివరాలు, కొత్తగా ఇంటిని నిర్మించతలపెట్టిన స్థలానికి సంబంధించిన వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్,గృహనిర్మాణశాఖ పీడీ రాజకుమార్, జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఏడీఎం పాల్గొన్నారు.



వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

నాణ్యమైన భోజనం అందించాలి

(ఆంధ్రజ్యోతి, కనగల్): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అధికారులను కలెక్టర్ ఇలాత్రిపాఠి ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. వంటగదిని పరిశీలించి నాణ్యమైన భోజనం అందించాలన్నారు. పాఠశాల ఆవరణ అపరిశుభ్రంగా ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో అశోక్‌రెడ్డి, తహసీల్దార్ పద్మ, ఎంపీడీవో జయరాం, జడ్పీ మాజీ సభ్యుడు నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, తదితరులు ఉన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి కలెక్టర్ స్థల పరిశీలన చేశారు. కనగల్ ఎస్‌ఎల్‌బీసీ క్వాటర్స్‌తో పాటు, సర్వే నెం 591లో (కేజీబీవీ పక్కన), సర్వేనెం 339లో (పల్లెప్రకృతి వనం వద్ద), కనగల్ గుట్ట వద్ద ప్రభుత్వ స్థలాలను స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. సుమారు 10 ఎకరాల స్థలంలో కళాశాల, అతిథి గృహం, ఆడిటోరియం, గ్రంథాలయ నిర్మాణానికి ప్రభుత్వం ఇటీవల ఆమోదం తెలిపింది. అందుకు అనువైన స్థలాన్ని గుర్తించి నివేదికను అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

కొత్త పోలీసులొచ్చారు

- నూతన కానిస్టేబుళ్లకు పోలీస్‌స్టేషన్ల కేటాయింపు
- నియామక పత్రాలు అందజేసిన ఎస్పీ శరత్‌చంద్రపవార్





మాట్లాడుతున్న ఎస్పీ, నూతనంగా నియామకాలు పొందిన కానిస్టేబుళ్లు

నల్లగొండ క్రైం, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఇటీవల పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగాలుపొంది శిక్షణ పూర్తి చేసుకున్న నూతన కానిస్టేబుళ్లకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్‌స్టేషన్ల వారీగా విధులను కేటాయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ జిల్లాకు వచ్చిన 290 మంది కానిస్టేబుళ్లకు నియామక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పోలీస్ విధులు చాలా ప్రత్యేకమైనవని, విధులు నిర్వర్తించే సమయంలో సమాజం దృష్టి పోలీసులపై ఉంటుందని అన్నారు. యూనిఫాంలో క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన బాధితులకు సత్వర న్యాయం అందించాలని సూచించారు. పోలీస్‌శాఖ ప్రతిష్ఠను పెంచుతూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములునాయక్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఆర్‌ఐలు సంతోష్, శ్రీను, సిబ్బంది ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గ్రీవెన్స్ డే

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వివిధ సమస్యలతో వచ్చే బాధితుల సమస్యలను పరిష్కరించేందుకే గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 35మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి ఫిర్యాదులను స్వీకరించి కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతీ ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేసి పర్యవేక్షణ చేస్తున్నామన్నారు.

'రాష్ట్రంలో సాంస్కృతిక విధ్వంసం'



తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న బీఆర్‌ఎస్ నేతలు

నల్లగొండ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో సాంస్కృతిక విధ్వంసం జరుగుతుందని, తెలంగాణ తల్లి స్వరూపాన్ని ఎందుకు మార్చుతున్నారో ప్రభుత్వానికి స్పష్టత లేదని మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య విమర్శించారు. తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్పు, ప్రతిష్ఠాపనకు నిరసనగా సోమవారం జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల ఎదుట తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్పు చేసిన తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించడం లేదన్నారు. ఆ విగ్రహం తెలంగాణ తల్లిగా కాకుండా కాంగ్రెస్ పార్టీ తల్లిగా రూపుదిద్దుకుందన్నారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తామని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విగ్రహాల రూపులు మార్చి కేసీఆర్ నుంచి తెలంగాణ వేరు చేయలేరన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో నాయకులు నిరంజన్‌వలీ, కటికం సత్తయ్యగౌడ్, రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, మాలే శరణ్యారెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, మారగోని గణేష్, కొండూరి సత్యనారాయణ, జమాల్ ఖాద్రీ, బోనగిరి దేవేందర్, దేప వెంకట్‌రెడ్డి, అయితగోని యాదయ్య, రావుల శ్రీనివాస్‌రెడ్డి, మెరుగు గోపి, లక్ష్మి, పద్మ, జయప్రదరెడ్డి, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

కళ్లుండీ అభివృద్ధి చూడలేని ప్రతిపక్షాలు



సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న నాయకులు

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండటౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ పట్టణంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా ప్రతిపక్ష నేతలు కళ్లుండీ చూడలేకపోతున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏఐసీసీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, మునిసిపల్ మాజీ చైర్మన్ బొడ్డుపల్లి లక్ష్మీశ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, నల్లగొండ మాజీ జడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, పాల్గొన్నారు.

రోడ్లు లేవు.. నీళ్లు రావు

» మిర్యాలగూడలోని ఇందిరమ్మ, మయూరి కాలనీ వాసుల ఇక్కట్లు » సమస్యలతో కుస్తీ పడుతున్న పేద ప్రజలు

మిర్యాలగూడ పట్టణంలోని శివారు కాలనీలైనా తాళ్లగడ్డ, ఇందిరమ్మ, మయూరి కాలనీల ప్రజలు సమస్యలతో కుస్తీ పడుతున్నారు. రోడ్లు కూడ అస్తవ్యస్తంగా ఉండడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీల మధ్య కంప చెట్లు పెరిగి విష సర్పాలు వస్తుండడంతో అవస్థలు పడుతున్నారు.
- (ఆంధ్రజ్యోతి -మిర్యాలగూడ)



మయూరి నగర్‌లో రోడ్డు దుస్థితి

ప్రభుత్వం మునిసిపల్ పరిధిలోని పేదల కోసం 2007లో చింతపల్లి రోడ్డులో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి లబ్ధి దారులకు పంపిణీ చేసింది. 2011లో ఏర్పాటు చేసిన ఫేజ్-3,4లో సుమారు 1200 వరకు గృహాలుండగా నేటి వరకు మౌలిక వస తులు కల్పించకపోవడంతో ఆయా కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. కనీసం ఫార్మేషన్ రోడ్లు లేకపోవడంతో ప్రయా ణం కష్ట సాధ్యంగా మారింది. వర్షా కాలంలో పెద్ద పెద్ద నీటి గుంతల ఉండడంతో పిల్లలు, వృద్ధులు రోడ్లపై నడవ డానికి జంకుతున్నారు. ప్రధాన రోడ్డుపై కిలో మీటరు దూరం వీధిలైట్లు ఏర్పాటు చేయకపోవడంతో రాత్రి సమయాల్లో చుట్టూ పొలాల మధ్య రోడ్డుపై ఒంటరిగా ప్రయాణించాలంటే భయ పడుతున్నారు. తాళ్లగడ్డ ఇందిరమ్మ కాలనీలో సరైన రోడ్లు మురుగు నీటి వసతి లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నికల ముందు హడావుడిగా నిర్మాణాలు

ఇందిరమ్మ కాలనీ ఫేజ్ 3లో అసెంబ్లీ ఎన్నికల ముందు హడావిడిగా మురుగు కాల్వలు, పార్క్ స్థలాలకు ప్రహరీలు నిర్మించి చేతులు దులుపుకున్నారు. నేటి వరకు వాటిని అభివృద్ధి చేయకపోవడంపై ప్రజల్లో నిరసన వ్యక్తం అవుతోంది. డ్రైనేజి కోసం రోడ్డుకు అడ్డంగా కాల్వలు నిర్మించి వాటిపై స్లాబు వేయలేదు. కాలనీలో ఏర్పాటు చేయ తలపెట్టిన 3 పార్కుల స్థలాలకు చుట్టూ ప్రహరీ నిర్మించి వదిలివేయడంతో నిర్వహణలేక కోట్లు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన పార్కుల్లో పశువులు తిరుగాడుతూ వృథాగా మారాయి.



ఇందిరమ్మ కాలనీ ఫేజ్- 3లోని ఓ రోడ్డు

16వ వార్డులోని మయూరినగర్‌లో చినుకు పడితే మట్టి రోడ్లన్నీ చిత్తడిగా మారుతున్నాయి. సైడ్ డ్రైన్స్ లేక రోడ్ల పైనే వర్షపు నీరు నిలవడంతో ప్రయాణం నరకంగా

మయూరి నగర్‌లో తాగునీటి కొరత

మారింది. కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసినప్పటికి వీధిలైట్ల అమరికకు ఏర్పా ట్లు చేయకపోవడంతో స్కూల్ పిల్లలు ఇంటికి తిరిగి వచ్చే 6 గంటల సమయానికే శీతాకాలం చీకట్లు కమ్మి విష కీటకాలు రోడ్లపైకి వస్తుండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి కోసం మిషన్‌భగీరథ నల్లాలు ఏర్పాటు చేయకపోవడంతో కాలనీలో తాగునీటి కొరత వెంటాడుతోంది.

కౌన్సిల్ తీర్మానాలు లేవు

10 నెలల కాలంగా కౌన్సిల్ తీర్మానాలు లేక పోవడంతో పనులు ప్రారంభించలేదు. పార్కుల నిర్మాణంలో మొదటి విడుత బిల్లుల చెల్లింపులేకపోవడంతో కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. పట్టణంలో సుమారు 4,800 వీధిలైట్లు అమర్చేందుకు అనుమతి మంజూరుకు జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపినాము.
-వెంకన్న, మునిసిపల్ డీఈ

సీసీ రోడ్లు వేయాలి



రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నాం. రోడ్లపై గుంతలలో వర్షపు నీరు నిలిచి దోమలు వృద్ధి చెంది వ్యాధులు విజృంభిస్తున్నాయి. ఇళ్ల మధ్య పిచ్చి మొక్కల పొదలతో జనవాసాల్లోకి విష పురుగులు వస్తున్నాయి. పిచ్చి మొక్కలను తొలగించి సీసీ రోడ్లు వేయాలి. బైపాస్ నుంచి ఇందిరమ్మ కాలనీ వరకు రోడ్డుపై వీధిలైట్లు ఏర్పాటు చేయాలి.
- తిరందాసు విష్ణు, ఫేజ్ 3, ఇందిరమ్మ కాలనీ

ఆటోలు తాగునీరు తెప్పించుకుంటున్నాం



రోజు ఆటోలు తాగునీరు తెప్పించుకుంటున్నాం. చిన్న వర్షం వచ్చినా రోడ్లు బురదగా మారి ఇంట్లో నుంచి బయటకు రాలేక పోతున్నాం. రోడ్డు సౌకర్యం లేక స్కూల్ బస్సు కాలనీ మొదట్లోనే ఆపివేస్తున్నారు. దీంతో స్కూల్‌కు వెళ్లేటప్పుడు, తిరిగి వచ్చే సమయంలో పిల్లల కోసం రోడ్డుపై వేచి చూడాల్సి వస్తున్నది. మిషన్ భగీరథ పైపులైన్లు వేసి రోజూ మంచినీరు సరఫరా చేయాలి. సీసీ రోడ్డు, వీధిలైట్లు ఏర్పాటు చేయాలి.
- మహేశ్వరి, మయూరినగర్, 16వ వార్డు

దేవరకొండ కోర్టు ప్రాంగణంలో స్వచ్ఛభారత్



స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న సివిల్ జడ్జి అనిత, జడ్జి, న్యాయవాదులు

దేవరకొండ, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): దేవరకొండ మున్సిప్ కోర్టు ప్రాంగణంలో సోమవారం ఉదయం స్వచ్ఛభారత్ నిర్వహించారు. దేవరకొండ సీనియర్ సివిల్ జడ్జి కె.అనిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రవీందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి హరీష్‌బాబు, మెజిస్ట్రేట్ పి.చెన్నయ్య పాల్గొని పిచ్చి మొక్కలను తొలగించారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గాజుల ఆంజనేయులు, సీనియర్ న్యాయవాది నెమికంటి గౌరిశంకర్, ఏజీబీ నెమికంటి రమాశంకర్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ బహిరంగ సభను జయప్రదం చేయాలి

చింతపల్లి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): నల్లగొండలో ఈ నెల 30న సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు పిలుపునిచ్చారు. మండలంలోని హరిజనాపురంలో పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఐ వందేళ్ల సంబురాలకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య, అంజల్ రావు, శేఖరాచారి, ఇద్దయ్య, లక్ష్మయ్య, బుచ్చయ్య పాల్గొన్నారు.

రజకులు సమష్టిగా ఉండాలి

చింతపల్లి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): రజకులందరూ సమష్టిగా ఉన్నప్పుడే తగిన గుర్తింపు ఉంటుందని రజక సంఘం మండల కార్య నిర్వహణ అధ్యక్షుడు నాగిళ్ల యాదగిరి, కానుగుల అబ్బయ్య అన్నారు. మండల కేంద్రంలో సోమవారం వారు మాట్లాడారు. రజక సంఘం ఏర్పాటు చేసుకొని ఒక్క గ్రామానికి ఇద్దరికి చొప్పున సభ్యులను ఎంపిక చేసుకోవడం జరుగుతుందన్నారు. రజక సంఘం ఆధ్వర్యంలో మండలంలో త్వరలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేస్తున్నామని వారు తెలిపారు. సమావేశంలో పగిళ్ల సాగర్, భూత రాజు, యాదయ్య, బొడ్డు యాదగిరి,ఎస్.శ్రీను, గోవిందగిరి, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ నివాళి

చింతపల్లి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంకటేశ్వర నగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు రాచమళ్ల వెంకటనారాయణ సోమవారం మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ఆయన మృతదేహం పూలమాల వేసి నివాళుర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో గొడుకొండ్ల మాజీ సర్పంచి కొండూరి శ్రీదేవీశ్రీనివాస్, గ్యార పోషయ్య, జిట్ట జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ నాణ్యమైన విద్యనందించాలి



దీక్షలో మాట్లాడుతున్న మామిడి రవి

హాలియా, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రజలందరికీ నాణ్యమైన విద్య, వైద్యం అందించాలని ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో హాలియాలో రిలే నిరా హార దీక్ష సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి రవి మాట్లాడుతూ ప్రజలందరికీ పేద మధ్య తరగతి ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇళ్ల సాధన కోసం రిలే నిరాహార దీక్షను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గోవర్ధన్ వంశీ, శివశంకర్, లక్ష్మణ్, నాగరాజు, రమేష్ పాల్గొన్నారు.

సమానంగా రిజిస్ట్రేషన్ చేస్తానని మాటతప్పారు



విలేకరులతో మాట్లాడుతున్న మణిమాల

వేములపల్లి, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): తమకు దక్కాల్సిన వాటా భూమిని సైతం మనుమడి పేరిట రిజిస్ట్రేషన్ చేశారనే కోపంతోనే మామతో దురుసుగా ప్రవర్తించానని మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన గగనపల్లి మణిమాల తెలిపారు. మామపై దాడి చేసిన కోడలు వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంపై సోమ వారం ఆమె స్పందించారు. తన మామ బుచ్చిరెడ్డి పేరిట 20గుంటలు, అత్త అనసూర్య పేరిట 3.10గుంటల భూమి ఉందన్నారు. ఆస్తి వివా దాల నేపథ్యంలో అత్త అనసూర్య పేరిట ఉన్న భూమిని ఇద్దరు కుమా రులు శ్రీనివాసరెడ్డి, శేఖర్‌రెడ్డిలకు సమానంగా పంచిఇవ్వాలని కొంత కాలం క్రితం పెద్దమనుషుల సమక్షంలో తీర్మానించుకున్నామన్నారు. సెప్టెం బరు 6న శేఖర్‌రెడ్డి కుమారుడు దిలీప్‌కు తన అత్త పేరిట ఉన్న భూ మి 3.10 ఎకరాలు సుమారు రూ.కోటికి విక్రయించినట్లు సేల్ డీడ్‌గా రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిసిందన్నారు. తమకు సమాచారం ఇవ్వకుండా, తమ వాటాకు దక్కాల్సిన 1.25 ఎకరాలు సైతం దిలీప్‌కు రిజిస్ట్రేషన్ చేశాడని ఆరోపించారు. ఈ వ్యవహారంపై గతంలో మండల, జిల్లా స్థాయి అధికారుల దృష్టికి సైతం తీసుకెళ్లామన్నారు. దిలీప్ ప్రణాళికతోనే మామ బుచ్చిరెడ్డిపై తాను దాడి చేసేలా ప్రేరేపించి, ఈ సంఘటనను సీసీ పుటేజీలో రికార్డ్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేసినట్లు వివరించారు. రెవెన్యూ, పోలీసు అధికారులు పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి న్యాయం చేయాలని ఆమె కోరారు. సమావేశంలో ఆమె భర్త శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక నాయకులు పల్లా వెంకటయ్య, వెంకన్న తదితరులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

లోవోల్టేజీ సమస్య పరిష్కారానికి అదనపు సబ్‌స్టేషన్లు

- శ్రీనివాస సుధీర్‌కుమార్,డీఈ



మిర్యాలగూడ డివిజన్ పరిధిలో విద్యుత్ లోవోల్టేజీ సమస్య పరిష్కా రానికి త్వరలో మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల పరిధిలో కొత్తగా 13 సబ్‌స్టేషన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు విద్యుత్ డీఈ శ్రీనివాస సుధీర్ కుమార్ తెలిపారు. వేసవిలో విద్యుత్ సరఫరాలో అవాంతరాలు ఏర్పడకుండా హై కెపాసిటీ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు సోమవారం ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.
(మిర్యాలగూడ అర్బన్-ఆంధ్రజ్యోతి)

ఆంధ్రజ్యోతి : డివిజన్ పరిధిలో ఎన్ని సబ్‌స్టేషన్లు ఉన్నాయి.?

విద్యుత్ డీఈ :మిర్యాలగూడ, సాగర్ నియోజకవర్గాల పరిధిలో 54 సబ్‌స్టేషన్లు ఉన్నాయి. మిర్యాలగూడలో 12, మిర్యాలగూడ రూరల్ పరిధిలో 22, హాలియా పరిధిలో 20 సబ్‌స్టేషన్లు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి : ఎన్ని కనెక్షన్లు ఉన్నాయి..?

డీఈ : డివిజన్ వ్యాప్తంగా 2,62,631 విద్యుత్ కనెక్షన్లు ఉండగా, వ్యవసాయానికి 73,361, ఇండస్ట్రీయల్ 1,347, గృహాలకు 1,60,719, ఇతర కనెక్షన్లు 27,204 ఉన్నాయి. వ్యవసాయానికి 18 గంటల సరఫరా జరుగుతుండగా, మిగిలిన కనెక్షన్లకు నిరంతరాయంగా సరఫరా చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : గృహజ్యోతి పథకం కింద ఎంత సబ్సిడీ లభిస్తోంది.

డీఈ : గృహవిద్యుత్ కనెక్షన్లు 1,60,719 ఉండగా ప్రతినెలా 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగిస్తున్న వారికి గృహజ్యోతి పథకం వర్తిస్తోంది. ప్రతినెలా రూ. 2.62 కోట్ల సబ్సిడీ లభిస్తోంది.

ఆంధ్రజ్యోతి : కొత్తసబ్‌స్టేషన్లు ఎక్కడెక్కడ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించారు..?

డీఈ : మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలో బొమ్మకల్లు, తిమ్మారెడ్డిగూడెం, యాద్గార్‌పల్లి, రాయినిపాలెం, తుంగ పాడు, సాగర్ నియోజకవర్గంలో వాచ్యాతండా, ఎర్రబెల్లి, వాల్యాతండా, వేంపాడు, నాయకునితండా, కుంకుడుచెట్టు తండా ప్రాంతాల్లో కొత్తగా సబ్‌స్టేషన్లు నిర్మించేందుకు ప్రతిపాదించాం.

ఆంధ్రజ్యోతి : వేసవిలో విద్యుత్ సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారా..?

డీఈ : వేసవిలో 18 సబ్‌స్టేషన్ల నుంచి విద్యుత్ వినియోగం అధికం ఉన్నట్లు గుర్తించాం. వాటన్నింటిలో 123 హై కెపాసిటీ డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయబోతున్నాం.

రేపు జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

పెద్దఅడిశర్లపల్లి,డిసెంబరు9(ఆంధ్రజ్యోతి): మండలంలోని అంగడిపేట ఎక్స్‌రోడ్డు వద్ద ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సందర్భంగా బుధవారం జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్స్ సోమవారం విలేకర్ల సమావేశంలో తెలిపారు. మొదటి బహుమతి రూ.25,000 వడ్డపల్లి శేఖర్‌రెడ్డి, రెండో బహుమతి రూ.20,000 బోల్లు గోవింద్, మూడో బహుమతి రూ.15,000 వీరమళ్ల పరమేష అందజేయునట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో పాల్గొనే బృందం నిర్వాహకులకు 88861 11756, 9790447177కు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని కోరారు.

యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా సురేష్



మాడ్గులపల్లి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని కల్వలపాలెం గ్రామానికి చెందిన చింతకాయల సురేష్ కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడిగా సోమవారం ఎన్నికయ్యారు. తన ఎన్నికకు సహకరించిన ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు.

రైళ్లకు జనరల్ బోగీలు పెంచడం హర్షనీయం

మిర్యాలగూడ టౌన్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్ట్ రైళ్లలో జనరల్ బోగీలను పెంచడం పట్ల బీజేపీ ఇండస్ట్రియల్ సెల్ జిల్లా కన్వీనర్ తల్లం అశోక్ హర్షం వ్యక్తం చేశారు. స్థానికంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైళ్లలో సాధారణ బోగీలు రెండు ఉండటంతో పేద, మధ్య తరగతి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బోగీలను పెంచడంతో పాటు ఆధునీకరించడం, ప్రమాదాలను తట్టుకునేలా రూపొందించడం గొప్ప విషయమన్నారు. కార్మిక, కర్షకులు, చిరు వ్యాపారులు ఇకపై సౌకర్యవంతమైన రైలు ప్రయాణం చేయొచ్చన్నారు. రైల్వేశాఖ ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పారిశ్రామిక విభాగ నాయకులు పాల్గొన్నారు.

ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

మిర్యాలగూడ టౌన్, డిసెంబరు9(ఆంధ్రజ్యోతి): ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. బీసీ విద్యార్థుల ఉన్నత విద్యకోసం రూపొందించిన జ్యోతిరావుఫూలే విదేశీ విద్యా నిధి పథకం అమలు జరగడం లేదని పేర్కొన్నారు. రెండేళ్లుగా ఆ పథకానికి దరఖాస్తు చేసుకుని అప్పులు చేసి విదేశాలకు వెళ్లిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల కోసం విద్యార్థులు తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, రాంబాబు, శ్రీను, అంజి పాల్గొన్నారు.

సత్వర వైద్య సేవలే ధ్యేయం

వేములపల్లి, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): బడుగు, బలహీనవర్గాల వారికి సత్వర వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని వేములపల్లి వైద్యాధికారి సుచరిత అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రభుత్వం మంజూరు చేసిన 108 వాహనాన్ని సోమవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా మేనేజర్ వై.మధు, ఈఎంటీ సైదులు, డ్రైవర్ సోమయ్య, పుట్టల కృపయ్య, రవీందర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, వెంకటేశ్వర్లు,పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

దామరచర్ల, డిసెంబరు9(ఆంధ్రజ్యోతి): వాడపల్లి మీనాక్షి అగస్త్యేశ్వరస్వామి ఆలయ హుండీని సోమవారం లెక్కించినట్లు ఆలయ చైర్మన్ కొందూటి సిద్దయ్య తెలిపారు. ఆలయానికి రూ.5,79,683 ఆదాయం వచ్చి నట్లు తెలిపారు. కార్యక్రమంలో పరిశీలకులు నిఖిల్, ఈవో బి.జ్యోతి, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి



రాస్తారోకో నిర్వహిస్తున్న రైతు సంఘం నాయకులు

గుర్రంపోడు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : బ్యాంకులో 7 డిసెంబరు, 2023లోపు రుణం తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని, రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విప్లవ రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం గుర్రంపోడు మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల నర్సింహ మాట్లాడుతూ నాలుగు విడతలుగా రుణమాఫీ చేశామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ గ్రామాల్లో సగం మంది రైతులకు రుణమాఫీ కాలేదని ఆరోపించారు. గతంలో ముఖ్యమంత్రి, మంత్రులు రూ.2లక్షలపైన అప్పు ఉన్న రైతులు బ్యాంకుల్లో జమచేస్తే రూ.2 లక్షలు లోపు రుణ మాఫీ చేస్తామని ప్రక టనలు చేశారని, కానీ ప్రస్తుతం దాని గురించి మాట్లాడడం లేదని విమర్శించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి డిప్యూటీ తహసీల్దార్ ఫరీరుద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు వనమాల కామేశ్వర్, బైరి సత్తయ్య, నల్లపు మార్కండేయ, నడ్డి మారయ్య, సత్తయ్య, నీలకంఠం శివయ్య, రేపాక లక్ష్మయ్య, హరికృష్ణ, జాల యాదయ్య, గుండె బోయిన మల్లయ్య, లాలయ్య, ముత్యాలు, ఆనంద్, రాములు, దుర్గయ్య పాల్గొన్నారు.

నీకు ఖాతా ఇవ్వను.. ఇష్టమున్నచోట చెప్పుకో

కొండమల్లేపల్లి సబ్ పోస్టుమాస్టర్ నిర్వాకం



ఆగ్రహం వ్యక్తం చేసిన హేమ్లానాయక్

కొండమల్లేపల్లి, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి) : తపాలా కార్యాల యంలో ఖాతా తీసుకునేందుకు వెళ్లిన రైతుపై సబ్ పోస్టుమాస్టర్ నీకు ఖాతా ఇవ్వనని, ఇష్టమున్న చోట చెప్పుకో వెళ్లగొట్టాడు ఈ ఘటన కొండమల్లేపల్లిలో సోమవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని జోగ్య తండాకు చెందిన రమావత్ మంత్రు పత్తిని విక్రయించగా రూ. 2.50 లక్షలు పోస్టాఫీస్‌లోని ఖాతాలో జమ య్యాయి. అయితే డబ్బులు డ్రా చేయడానికి మంత్రు, అతడి కుమారుడు గిరితో కలిసి సోమవారం పోస్టా ఫీస్‌కు వచ్చారు. మంత్రుకు పోస్టాఫీస్‌లో జీరో అకౌంట్ కావడంతో రూ.2 లక్షల మాత్రమే డ్రా చేయడానికి పరిమితి ఉంటుంది. ఆ ఖాతాకు అనుబంధంగా ఫిక్స్ డిపాజిట్ అకౌంట్ తీయడం కోసం ఇక్కడికి వచ్చినట్లు గిరి పేర్కొన్నాడు. రూ. 500 ఉంటే ఖాతా ఇస్తారని, కానీ ఇక్కడ సబ్ పోసు మాస్టర్ హేమ్లానాయక్ మాత్రం రూ.1000 ఉంటే నే అకౌంట్ ఇస్తానని లేదంటే ఇవ్వనని తేగేసి చెబుతూ ఫోన్‌లో చిత్రీక రించినందుకు దాడి చేయ బోయినట్లు గిరి వాపోయాడు. ఉన్నతా ధికారులు సదరు ఉద్యోగిపై శాఖాపరంగా చర్యలు తీసుకోవాలంటూ కోరారు.

ఈ విషయంపై పోస్టల్ అధికారి కేతావత్ హేమ్లానాయక్ వివరణ కోరగా విధి నిర్వాహ ణలో బిజీగా ఉండగా వెంటనే ఖాతా కావాలని అడిగాడు.. కొద్దిసేపు ఆగాలని అనగానే నా టేబుల్ వద్దకు వచ్చి వీడియో తీస్తూ దురుసుగా వ్యవహరించాడు. కావా లని రాద్ధాంతం చేయడం సరికాదు.

మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్





పోలీసుల అదుపులో తిరుమలగిరి(సాగర్), మాడ్గులపల్లి మండలాల మాజీ ప్రజా ప్రతినిధులు

తిరుమలగిరి(సాగర్), డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): పెండింగ్ బిల్లుల గురించి అసెంబ్లీ ముట్టడికి వెళ్లనున్న నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల మాజీ సర్పంచులను సోమవారం పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. మండలానికి చెందిన తుడుం రమణ, ముత్తయ్య, పోలెపల్లి అంజనేయులు, సపావత్ స్వామి, కాంసాని శ్రీనివాస్‌రెడ్డి, ఆంగోతు కోట్యాతోపాటు పలువురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్‌ఐ వీరశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ పదవీకాలం ముగిసి సంవత్సరం కావొస్తున్నప్పటికీ నేటికి పెండింగ్ బిల్లులను మంజూరు చేయకపోవడం శోచనీయమన్నారు.

మాడ్గులపల్లి : మాజీ సర్పంచులు చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా పోలీసులు మండల మాజీ సర్పంచ్‌లను సోమ వారం ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచ్‌లు అలుగుబెల్లి గోవింద్‌రెడ్డి, గడ్డమీద సైదులు, సింగం శివ, బుర్ర సైదులు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహ రూపం మార్చడం దురదృష్టకరం: బీఆర్ఎస్

దేవరకొండ, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): తెలంగాణ తల్లి రూపు, రేఖలను మార్చి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడం దురదృష్టకరమని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గాజుల ఆంజనేయులు అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్రకమిటీ పిలుపుమేరకు సోమవారం దేవర కొండలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసి మాట్లాడారు. కేసీఆర్ దీక్ష దివాస్ వల్లే తెలంగాణ రాష్ట్రానికి నిజమైన విజయ దివాస్ అని అన్నారు. కోట్లాది మంది తెలంగాణ ప్రజలలో స్ఫూర్తిని నింపిన తెలంగాణ తల్లి రూపు, రేఖ లను మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వేముల రాజు, రవికుమార్, జానిబాబా, బొడ్డుపల్లి కృష్ణ, పొట్ట మధు, చిత్రం యేసోబు పాల్గొన్నారు.

'అభివృద్ధి శూన్యమని విమర్శించడం సరికాదు'

హాలియా, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి శూన్యం అని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ విమర్శించడం సరికాదని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌని రాజారమేష్‌యాదవ్ విమర్శించారు. సోమ వారం హాలియాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మా ట్లాడారు. గెలిచిన సంవత్సరంలోనే ఎమ్మెల్యే కుందూరు జైవీర్ సుమా రు రూ. 160 కోట్లతో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయి ంచారని, తన సొంత ఖర్చులతో సైతం రూ.70 లక్షలతో సాగర్‌లో బ్రిడ్జి నిర్మాణం, రూ. 50 లక్షలతో దుప్పట్ల పంపిణీ, సామాన్య కార్యక ర్తలకు పలు సందర్భాల్లో రూ. 40 లక్షలు అందించిన ఘనత ఆయనది అన్నారు. విలేకరుల సమావేశంలో యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొరెడ్ల నర్సింహా, నాయకులు ముత్యాలు, సురభి హరిబాబు, కుమార్, శ్రీకాంత్, మహేష్, శేఖర్, నితీన్, ప్రకాష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్ : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అన్ని మండల కేంద్రాల్లో సోమవారం మండల సమగ్ర శిక్షా ఉద్యోగులు సోమవారం రిలే దీక్షలు కొనసాగించారు. వీరి దీక్షకు టీఎస్ పీఆర్‌టీయూ, టీఎస్ యూటీఎఫ్ నాయులకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయడంతోపాటు కనీస వేతనం అందించాలన్నారు. సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు ఈనెల10 నుంచి చేపట్టనున్న నిరవధిక సమ్మె నోటీసును ఎంఈవోలకు సోమవారం అందజేశారు. ఏళ్ల తరబడి కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వర్తిస్తున్నప్పటికి రెగ్యులరైజ్ చేసి పేస్కేలు ఇవ్వకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి గతంలో హామీ ఇచ్చిన విధంగా సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులను రెగ్యులైజ్ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని (టీపీయూఎస్ అనుముల మండలాధ్యక్షుడు రేణికుంట్ల రాజశేఖర్ కోరారు. సమగ్ర సర్వేలో ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పని చేశారని శ్రమకు తగ్గ వేతనాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తెలంగాణను ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



మిర్యాలగూడ పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్ : కాంగ్రెస్ పార్టీ మాజీ అధినేత సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను సోమవారం మిర్యాలగూడ, దేవరకొండ డివిజన్ పరిధిలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని మండల కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో కేక్‌లు కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌కు ద దక్కుతుందన్నారు. హాలియాలో సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కేక్‌ను కట్ చేశారు. రెండుసార్లు ప్రధాన మంత్రిగా అవకాశం వచ్చినా కూడా ప్రధాన మంత్రి పదవి చేపట్టకుండా తృణ ప్రాయంగా వదిలివేసిన గొప్ప నాయకురాలు అని కొని యాడారు. పలు ప్రాంతాల్లో బైక్ ర్యాలీ నిర్వహించి ఏరియా ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.